

మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్,



https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY








సంపుటి 10 | సంచిక 142 | కర్నూలు | బుధవారం జూన్ 18, 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi


### జాతీయ స్థాయికి మించి పెరిగిన

## ఏపీ తలసరి ఆదాయం




అమరావతి(శ్రీచక్ర) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రణాళిక శాఖపై రాష్ట్ర సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఏపీ సీఎస్ విజయానంద్, సంబంధిత అధికారులు హాజరయ్యారు. ఏపీ ఎకానమీ, గ్రోత్ డ్రైవర్స్, జీఎస్డీపీ ప్రొజెక్షన్స్, కీ పెర్ఫామెన్స్ ఇండికేటర్లపై సమీక్షించారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో జాతీయ స్థాయికి మించి ఏపీ తలసరి ఆదాయం పెరిగిందని అధికారులు వెల్లడించారు. 2024-25కు జాతీయ స్థాయిలో సరాసరి తలసరి ఆదాయం 8.7 శాతంగా ఉంటే.. ఏపీ ఆదాయం 11.89 శాతం నమోదు చేసిందని అధికారులు సీఎం చంద్రబాబుకి వివరించారు. తలసరి ఆదాయం, జీఎస్డీపీ, రాష్ట్ర ఆదాయాలు ఎలా పెరుగుతాయనే అంశంపై అధికారులు అంచనాలు రూపొందించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. రాష్ట్రం స్వయం సమృద్ధి సాధించాలంటే ఏం చేయాలనే అంశంపై డేటా అనలిటిక్స్ చేయాలని సూచించారు. సేవల రంగం అభివృద్ధి జరిగేలా దృష్టి పెడితే ఆర్థిక సుస్థిరతను సాధించగలమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గ్రామస్థాయిలో కూడా కీ-పెర్ఫామెన్స్ ఇండికేటర్లు పెడితే.. క్షేత్రస్థాయిలో పోటీతత్వం పెరుగుతోందని సీఎం చంద్రబాబు చెప్పారు. 15 శాతం వృద్ధి లక్ష్యంగా ప్రణా ళికలు చేయడంతో పాటు.. పనితీరును మెరుగుపరుచుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు.స్వర్ణ ఆంధ్ర విజన్ ఏ2047ని పకడ్బందీగా అమలు చేయడం కోసం సీఎం చంద్రబాబు చర్యలు తీసుకుం టున్నారు. నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ అమలు కోసం యంగ్ ప్రొఫెషనల్స్‌ను నియమించాలని సీఎం నిర్ణయించారు. 48 నెలల పాటు పనిచేయడానికి ప్రతి నియోజకవర్గానికి ఒక్కొక్కరి చొప్పున యంగ్ ప్రొఫెషనల్స్‌ని నియమించాలని అధికారులకు సూచించారు. ఏపీవ్యాప్తంగా 175 మంది యంగ్ ప్రొఫెషనల్స్ నియామకానికి అనుమతిస్తూ సీఎం చంద్రబాబు ఆదేశాలిచ్చారు

## యోగా ప్రపంచ ఐక్యతా స్ఫూర్తిని ప్రతిబింబిస్తుంది: ప్రధాని మోదీ



యోగా అనేది కేవలం వ్యక్తిగత ఆరోగ్యం గురించి మాత్రమే కాకుండా, మానవత్వం, పర్యావరణ పరిరక్షణ, ప్రపంచ ఐక్యతా స్ఫూర్తిని నెలకొల్పడానికి కూడా తోడ్పడుతుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. జూన్ 21వ తేదీన విశాఖపట్నంలో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని ప్రధాని పిలుపునిచ్చారు. ఈ మేరకు యోగా దినోత్సవ సందేశంతో కూడిన లేఖను ప్రధాని విడుదల చేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలు యోగా కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. 'చారిత్రాత్మక యోగా ప్రస్థానం విజయవంతంగా 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ ఏడాది అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని మరింత వైభవంగా నిర్వహించుకోబోతున్నాం. గత పదేళ్లుగా యోగా కేవలం భారతదేశంలోనే కాదు.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలందరికీ చేరువై వారి జీవితాల్లో సానుకూల ప్రభావం చూపుతోంది. అది మనందరికీ గర్వకారణం. ఈ ఏడాది విశాఖపట్నం కేంద్రంగా జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని 'యోగా.. ఒక భూమి.. ఒక ఆరోగ్యం..' అనే థీమ్‌తో జరుపుకోబోతున్నాం' అని ప్రధాని పేర్కొన్నారు.'యోగా మన సంస్కృతిలో ఒక అంతర్భాగం. ఇది శరీరం, మనసు మధ్య సమతుల్యతను సాధించడంలో సహాయపడుతుంది. శారీరకంగా, మానసికంగా స్వావలంబన పొందిన పౌరులు దేశ నిర్మాణంలో మరింత కీలక పాత్ర పోషించగలరు. దేశవ్యాప్తంగా ప్రతి పంచాయతీ పరిధిలో జూన్ 21న జరగబోయే అంతర్జాతీయ యోగా దినోత్సవంలో వీలనంత ఎక్కువ మందిని భాగస్వామ్యం చేయాల'ని ప్రధాని మోదీ అకాంక్షించారు.

## అమరావతి నిర్మాణంలో కీలక అడుగు



అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణంలో మరో కీలక అడుగు ముందుకు పడింది. 2018 నుంచి పెండింగ్‌లో ఉన్న రెండు ప్రాజెక్ట్‌లకి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. రూ 2,787 కోట్లతో నిర్మించే ప్రాజెక్ట్‌లని ఆమోదించింది. రూ. 1329 కోట్లతో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు క్వార్టర్స్ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అదేవిధంగా రూ. 1458 కోట్లతో కామన్ సెంట్రల్ సెక్రటేరియట్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది.ఈ రెండు ప్రాజెక్ట్‌లని అఖచిఆ నిర్మిస్తోందని కేంద్ర ఆర్థిక శాఖలోని ఇలీజూవనిటతిబిబీతీవ విభాగం ఆఫీస్ ఓ ప్రకటన విడుదల చేసింది. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ ద్వారా కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వివరాలు వెల్లడించారు. 2018 నుంచి పెండింగ్‌లో ఉన్న ఈ రెండు ప్రాజెక్ట్‌లకి కేంద్ర ఆర్థిక శాఖ ఆమోద ముద్ర వేసిందని పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు.

## గోదావరి మిగులు జలాలతో బనకచర్ల

### సముద్రంలో కలిసే నీటినే వినియోగించేలా ప్లాన్

### ఎగువ రాష్ట్రాలకు ఎలాంటి నష్టం లేదు: రామానాయుడు




అమరావతి,జూన్ 17 : గోదావరి వరదల వల్ల ఎపికే ఎక్కువ నష్టం అని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. పర్యావరణ అనుమతుల కోసమే కేంద్రానికి లేఖ రాశాం అని అన్నారు. ఈ సందర్భంగా నిమ్మల మీడియాతో మాట్లాడుతూ.. వరదల వల్ల నష్టపోతున్న ఎపికి.. నీళ్లు ఉపయోగించుకునే హక్కుఉందని చెప్పారు. గోదావరి నీళ్లు నిరుపయోగంగా సముద్రంలో కలుస్తున్నాయని, ఎగువ నీటి అవసరాలు తీరిన తర్వాతే బనకచర్లకు నీళు వృథాగా పోతున్నాయని ఆ నీళ్లనే బనకచర్లకు వాడుకుంటాం అని తెలియజేశారు. రాజకీయ లబ్ధి కోసమే బనకచర్లపై వైసిపి విమర్శలు చేస్తుందని మండిపడ్డారు. ప్రాజెక్టుతో ఎగువ రాష్ట్రాలకు నష్టం లేదని అన్నారు. బనకచర్లపై అనవసర రాద్ధాంతం చేస్తున్నారని, ప్రాజెక్టుపై అనుమానాలు అవసరం లేదు అని నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు వల్ల ఎగువ రాష్ట్రాలకు ఎలాంటి నష్టం లేదని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ఈ ప్రాజెక్టుపై ఆయన సచివాలయంలో పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఏటా గోదావరి నుంచి 3 వేల టీఎంసీలు వృథాగా సముద్రంలోకి పోతున్నాయని ఆయన వివరించారు. 'ప్రపంచంలోనే ఒక నదిలో ఒకే సమయంలో 50 లక్షల క్యూసెక్కులు ప్రవహించే నది గోదావరి. పోలవరం వద్ద లభ్యమయ్యే గోదావరి వరద జలాలను మాత్రమే ఉపయోగించుకుంటాం. వృథాగా సముద్రంలోకి పోయే నీటిని మాత్రమే బనకచర్లకు తరలిస్తాం. ఎక్కడా నికర జలాలను వాడట్లేదని స్పష్టంగా చెబుతున్నాం. ఎగువ రాష్ట్రాలకు కేటాయించిన నీటిని వాడుకునే పరిస్థితి లేదని ఆయన వెల్లడించారు. బనకచర్ల ప్రాజెక్టుపై వాస్తవాలు ప్రజలకు తెలియాలని, దీనిపై అసత్యాలు ప్రచారం చేస్తున్నారని, గత 50 ఏళ్లుగా గోదావరి నీరు వృథాగా 3000 టీఎంసీల నీరు సముద్రంలో కలుస్తోందని, ఇందులో 200 టీఎంసీల నీరు ఉపయోగించి బనకచర్లకు తరలించాలనే ఈ ప్రాజెక్ట్ నిర్మాణ ఉద్దేశమని ఏపీ నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. మూడు సెగ్మెంట్‌లుగా బనకచర్ల నిర్మాణం జరుగుతుందని, పోలవరం నుంచి ప్రకాశం బ్యారేజీ వరకు.. ప్రకాశం బ్యారేజీ నుంచి బొల్లాపల్లి రిజర్వాయర్ వరకు.. సెగ్మెంట్ 2: బొల్లాపల్లి నుంచి బనకచర్ల వరకు.. సెగ్మెంట్ 3.. ఇలా మూడు సెగ్మెంట్‌లలో నిర్మాణం జరుగుతుందని మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు. బనకచర్లపై వస్తున్న ఆరోపణలు కేవలం రాజకీయాల కోసమేనని, సాంకేతిక అంశాల కన్నా రాజకీయంపై దృష్టితోనే ఆరోపణలు చేస్తున్నారని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. తెలంగాణలో అంతర్గత రాజకీయలు కోసం బనకచర్లపై విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. ఎలాంటి అనుమతి లేకుండా ఏపీ ప్రభుత్వం ముందుకు వెళుతోందని అసత్యాలు చెబుతున్నారని మండిపడ్డారు. అన్ని నియమ నిబంధనల ప్రకారమే అనుమతి తీసుకుని నిర్మాణం జరుగుతుందన్నారు.

## చదువుల రారాజు "భవనాశి ఈసంత్"

**ఆల్ ఇండియా నీట్‌లో 657వ ర్యాంక్**

**కర్నూలుకే వన్నెతెచ్చిన భవనాశి ఈసంత్**

**తల్లితండ్రుల ప్రోత్సాహమే విజయానికి నాంది**

**ఉపాధ్యాయుల పర్యవేక్షణలో ముందడుగు**




కర్నూలు, జూన్ 17 (శ్రీచక్ర): పిల్లల అభిప్రాయాన్ని తల్లిదండ్రులు ప్రోత్సహించాలి. పిల్లలు ఆలోచన విధానాన్ని ఉపాధ్యాయుల కంటే తల్లిదండ్రుల గ్రహించి ఉండాలి. పిల్లల క్యారెక్టర్ పై ఒరిజినాలిటీ తెలుస్తుంది.ఆల్ ఇండియా ర్యాంకర్ భవనాసి ఈసంత్, తల్లిదండ్రులు శ్వేత శ్రీ, రమేష్ లు వెల్లడి.పిల్లల కష్ట ఫలితం రిజల్ట్ రోజున తెలుస్తుంది.పదిమంది అభినందనలు తెలిపినప్పుడు ఆనందం వెల్లుబుచ్చుతుంది. కష్టపడనిదే ఏది ఊరిక రాదని, పిల్లలు పడే కష్టం రిజల్ట్ రోజున తెలుస్తుందని ఆల్ ఇండియా ర్యాంకర్ భవనాసి ఈశాంత్, తల్లి భవనాసి శ్వేతాశ్రీ, తండ్రి భవనాసి రమేష్ లు తెలిపారు. మంగళవారం కర్నూలు నగరంలోనీ గాంధీ నగర్ అరుణోదయ సూపర్ మార్కెట్ భవనంలో విలేకరులతో మాట్లాడారు.ఈ సందర్భంగా భావనాసి ఇషాంత్ తండ్రి భవనాసి రమేష్ మాట్లాడుతూ తన కుమారుడు భావనాసి ఈశాంత్ పదవ తరగతి ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో500 మార్కులకు గాను 476 మార్కులతో ఫస్ట్ ర్యాంకు సాధించడం, ఇంటర్ సెకండ్ ఇయర్ విజయవాడ లోనే కన్నూరు నారాయణ కళాశాలలో 500 మార్కులకు గాను 472 మార్కులతో ఫస్ట్ ర్యాంక్ సాధించడం తల్లిదండ్రులలో అంతు పట్టలేని ఆనందం వెలువడిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆర్య వైశ్య కమ్యూనిటీలో ఒకేఒక్కరు నా కుమారుడు ఈసంత్ కు అల్ ఇండియాలో657 ర్యాంక్ రావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. భావనసి ఈశాంత్ తల్లి భావనసి శ్వేతశ్రీ మాట్లాడుతూ తమ ఆనందం కంటే పిల్లల ఆనందమే ముఖ్యమంటూ నిరంతరం శ్రమిస్తూ వారి చదువులకై శ్రమించిన ఫలితం దక్కిందని, పిల్లల చదువు పట్ల తల్లిదండ్రులు నిరంతరం శ్రమించినప్పుడే మంచి భవిష్యత్తు అందిస్తూ కష్టానికి తగ్గ ఫలితాలు అందుతాయని సూచించారు. ఆల్ ఇండియా ర్యాంకర్ భవనాసి ఈశాంత్ మాట్లాడుతూ ఆల్ ఇండియా ర్యాంక్ 657 రావడం వెనక తల్లిదండ్రుల కటోర శ్రమ, సహాయ సహకారాలతో పాటు నారాయణ కళాశాల ఉపాధ్యాయుల సహకారంతో సాధించడం జరిగిందని చెప్పారు.పిల్లల కృషి పట్టుదలకు తోడ్పాటు అందించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని, ఒత్తిడి లేని మమకారం చూపి పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దెందుకు పాటుపడవలసిన అవసరం పిల్లల తల్లిదండ్రులపై ఉందని భావనసి ఇషాంత్ తల్లిదండ్రులు భావనాసి రమేష్, భావనాసి శ్వేతశ్రీ కోరారు.

## నేడు పల్నాడు జిల్లాలో వైసీపీ అధినేత జగన్ పర్యటన

### పరిమిత సంఖ్యలో రావాలని పోలీసుల ఆంక్షలు

గుంటూరు,జూన్ 17( : నేడు పల్నాడు జిల్లాలో వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బుధవారం పర్యటించనున్నారు.. సత్తెనపల్లి మండలం రెంటపాళ్లలో పర్యటించేందకు వెళ్లనున్నారు. ఉదయం 9.00 గంటలకు తాడేపల్లి నివాసం నుంచి బయలుదేరి పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం రెంటపాళ్ల చేరుకుంటారు.. అక్కడ ఆత్మహత్య చేసుకున్న రెంటపాళ్ల ఉపసర్పంచ్ కొర్లకుంట నాగమల్లేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శిస్తారు.. అనంతరం



మధ్యాహ్నం అక్కడి నుంచి బయలుదేరి తాడేపల్లి నివాసానికి చేరుకుంటారు.. అయితే, పల్నాడు జిల్లాలో జగన్ పర్యటనపై పోలీసులు ఆంక్షలు విధించారు.. పోలీసుల ఆంక్షలపై వైసీపీ నేతలు మండిపడుతున్నారు.. కూటమి ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా.. సత్తెనపల్లిలో జగన్ పర్యటించి తీరుతారని స్పష్టం చేశారు వైసీపీ నేతలు.. దీంతో, వైఎస్ జగన్ పల్నాడు జిల్లా పర్యటనపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.. మరోవైపు, రేపు జగన్ పర్యటనకు భారీగా వైసీపీ కార్యకర్తలు తరలివచ్చే అవకాశం ఉందని పార్టీ నేతలు చెబుతున్నారు.. కాగా, వైఎస్ జగన్ పర్యటనపై వైసీపీ నేతలు జిల్లా పోలీసుల్ని అనుమతి కోరారు.. అయితే, భారీగా జనం వస్తే శాంతిభద్రతలకు విఘాతం కలుగుతుందన్న ఎస్పీ కంచి శ్రీనివాసరావు .. వైసీపీ నేతలు అడిగిన విధంగా అనుమతి ఇవ్వలేమని స్పష్టం చేశారు. కార్యక్రమానికి పరిమిత సంఖ్యలో మాత్రమే రావాలని, లేకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు..

# యోగ మన వారసత్వ సంపద

**విద్యార్థులు విద్యతో పాటు యోగాభ్యాసం చేయాలి**

**రాష్ట్ర పరిశ్రమలు,వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి. జి.భరత్**







కర్నూలు, జూన్ 17 (శ్రీచక్ర): వేల సంవత్సరాల నుండి వస్తున్న యోగా మన వారసత్వ సంపద అని చదువుతోపాటు ఆరోగ్యంగా ఉండడం కూడా ముఖ్యమని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి. జి.భరత్ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం కర్నూలు నగరం లోని అవుట్ డోర్ స్టేడియం లో మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులు, విద్యార్థులు ఎన్సీసీ విద్యార్థులు, మహిళలు, అధికారుల భాగస్వామ్యంతో 5 వేల మంది తో నిర్వహించిన థీమాటిక్ యోగా ప్రదర్శన నిర్వహించారు.. యోగా శిక్షకులు మునిస్వామి యోగా ప్రోటోకాల్ ప్రకారం యోగాసనాలు వేయించారు. యోగ కార్యక్రమం నిర్వహణ తరువాత మంత్రి టి.జి.భరత్ మాట్లాడుతూ యోగా కార్యక్రమంలో పాల్గొనేందుకు దాదాపు 11 లక్షల మంది రిజిస్ట్రేషన్ చేసుకుని, కర్నూలు జిల్లా మొదటి స్థానంలో నిలిచిందని అభినందించారు. యోగా ఐదు వేల సంవత్సరాల నుండి మనకు వారసత్వంగా వస్తోందని, యోగా వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం లభిస్తుందని మంత్రి పేర్కొన్నారు. విద్యార్థులు విద్యతో పాటు యోగా చేయడం అలవర్చుకోవాలని తెలిపారు. ప్రజలకు యోగా పట్ల అవగాహన కల్పించి, ఆరోగ్యంగా ఉండాలన్న సంకల్పంతో మే 21 నుండి జూన్ 21 వరకు నెల రోజుల పాటు యోగా కార్యక్రమాలు నిర్వహించేలా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకున్నారన్నారు. ఈనెల 21 వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా దేశ ప్రధానమంత్రి ముఖ్యమంత్రి విశాఖపట్నం సముద్రతీరంలో ఐదు లక్షల మందితో నిర్వహించనున్న యోగా కార్యక్రమంలో పాల్గొంటున్నారని, ఈ యోగా కార్యక్రమం గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు లో స్థానం సంపాదించేలాగా ఉంటుందని మంత్రి తెలిపారు. కర్నూలు అవుట్డోర్ స్టేడియం అభివృద్ధికి, అవసరమైన చర్యలు చేపడుతున్నామని, అందులో భాగంగా వాకింగ్ ట్రాక్ తదితర సదుపాయాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రీన్ కో ద్వారా సీ ఎస్ ఆర్ నిధులు రూ.4 కోట్లతో టిడ్ కో గృహ సముదాయాల దగ్గర అంతర్జాతీయ స్థాయిలో క్రికెట్ స్టేడియం ను నిర్మించే చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణలో కర్నూలు జిల్లా అగ్రగామిగా ఉందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వచ్ఛ ఆంధ్ర , స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాలను చేపట్టారని, అవి విజయవంతం అయ్యాయని తెలిపారు. ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని ఒక నెల రోజుల పాటు" యోగాంధ్ర" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని, ఈ కార్యక్రమానికి ప్రజలందరూ సహకరిస్తున్నారని తెలియజేశారు. జూన్ 21న జరిగే అంతర్జాతీయ యోగా కార్యక్రమం కూడా విజయవంతం చేయాలని, అధిక సంఖ్యలో పాల్గొని రాష్ట్రంలోనే జిల్లాను మొదటి స్థానంలో నిలిపేలా సహకరించాలని కోరారు. జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ యోగాంధ్ర కార్యక్రమంలో 10 లక్షల 96 వేల మంది కర్నూలు జిల్లా నుండి రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందని , ఇది రాష్ట్రంలోనే అత్యధిక నమోదు అని తెలిపారు. కర్నూలు జిల్లా వాసులు ప్రతి కార్యక్రమంలోనూ ముందుండి విజయవంతం చేయాలన్న తపన తో సహకరిస్తున్నారని, ఇందువల్ల ప్రతి ప్రభుత్వ కార్యక్రమంలో కర్నూలు జిల్లా మొదటి ఐదు స్థానాల్లో ఉంటోందని తెలిపారు. ఈనెల 21వ తేదీ న విశాఖపట్నంలో నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొంటున్నారని, 5 లక్షల మందితో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారన్నారు. కర్నూలు జిల్లాలో జూన్ 21 న జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు మాట్లాడుతూ 2 లక్షల 40 వేల సింహ భాగం రిజిస్ట్రేషన్లు కర్నూలు మున్సిపల్ శాఖ ద్వారా నమోదు కావడం గర్వంగా ఉందని తెలిపారు. పారిశుధ్య కార్మికుల చే యోగా నిర్వహణ అందరి సహకారంతో విజయవంతం చేశామని తెలిపారు. ఈ యోగ కార్యక్రమానికి వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, సీఈవో సెట్కూర్ వేణుగోపాల్, జిల్లా పరిషత్ సీఈవో నాసర రెడ్డి , ఎన్ సి సి కల్నల్ ప్రసాద్, డిస్ డి ఓ భూపతి రావు, కార్పొరేటర్ పరమేష్, ఆయుష్ డాక్టర్ ప్రసాద్ , మునిస్వామి, జిల్లా యోగా సంఘం కార్యదర్శి అవినాష్, జిల్లా అధికారులు మున్సిపల్ శాఖ సిబ్బంది మెప్మా సిబ్బంది ఎన్సిసి విద్యార్థులు, సాధారణ ప్రజలు యోగా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## టీబీ ముక్తభారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా రోగులకు అన్ని ఉచిత పరీక్షలు, ఎక్స్ రేలు, గర్భవతులకు అన్ని ఉచిత పరీక్షలు,హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు,



పెద్దకడుబూరు,జూన్, 17 (శ్రీ చక్ర ):- పెద్దకడుబూరు మండల పరిధిలోని జాలవడి గ్రామంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన టిబి ముక్త భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా క్షయ వ్యాధి అనుమానిత లక్షణాలు కలిగిన వారికి ఎక్స్ రేలు, రక్త పరీక్షలు నిర్వహించి జబ్బుకి తగ్గ రోగానికి ఇంజక్షన్లను, మెడిసిన్ లను ఉచితంగా అందజేశారు.ఈ కార్యక్రమాన్ని జిల్లా లెప్రసి ఎయిడ్స్ మరియు టిబి నియంత్రణ అధికారి డాక్టర్ భాస్కర్ గ్రామ సచివాలయ ప్రభుత్వ వైద్యులు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్షయ వ్యాధి అంటే ఇది ఒక అంటూ వ్యాధి అని చయా వ్యాధి రోగి దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు వారి నుండి క్షయ క్రిములు గాలి ద్వారా ఇతరులకు వ్యాపిస్తాయని అలాంటప్పుడు పక్కన ఉండే వ్యక్తులు కూడా పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రోగులకు కానీ సామాన్య వ్యక్తులకు కానీ రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం, తేమడలో రక్తం పడటం, చాతిలో నొప్పి, ఆయాసం, శ్వాస ఆడక పోవడం, ఆకలి మందగించడం, బరువు కోల్పోవడం, శరీరంలోని ఇతర భాగాలలో వాపు, ఇవన్నీ రోగాలు కలిగిన వారు తప్పనిసరిగా గల్ల పరీక్షలు మరియు ఎక్స్ రే పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. టీబి వ్యాధి నిర్ధారణ జరిగిన పేషెంట్లకు చికిత్స మందులు ఉచితంగా ఇవ్వడంతో పాటు చికిత్స సమయంలో పోషకాహారం నిమిత్తం ప్రతి నెల రోగి యొక్క బ్యాంకు ఖాతాలో వెయ్యి రూపాయలు జమ చేయడం జరుగుతుందని వైద్యాధికారి డాక్టర్ సుస్మిత తెలిపారు. గ్రామంలోని ఎటువంటి వ్యాధులు కలిగిన కూడా మీ దగ్గరలోనే గ్రామ సచివాలయ ఏఎన్ఎం వైద్యాధికారి కానీ, ఎం. ఎల్. హెచ్. సి వైద్యాధికారి ప్రీత?ళి5:04 ఖఒ, 6/17/2025ఠ +91 97038 60909: ప్రీతిక దగ్గరకు వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. గ్రామంలోని ప్రజలకు ఎల్లవేళలా ఆశ కార్యకర్తలు అందుబాటులో ఉంటారని తెలిపారు. గ్రామంలోని గర్భవతులకు కూడా వైద్య పరీక్షలు నిర్వహించి వారికి తగ్గ ట్రీట్మెంట్ ను నిర్వహించారు. గర్భవతులు ఆహారం తీసుకోవడంలో కానీ, వ్యవసాయ పనుల్లో నిమగ్నం అవడంలో కానీ తీసుకోవాల్సిన సూచనలను, సలహాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీబీ సూపర్వైజర్లు చాంద్ బాషా, మల్లికార్జున, ఎంపీహెచ్ఇవో వెంకటేశ్వర్లు, శ్రీధర్, ఎమ్ ఎల్ హెచ్ పి. ప్రీతిక, రేవతి, నరసన్న, తౌఫిక్ భాష, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చట్ట ప్రకారం జీఎస్టీ సజావుగా చెల్లించేలా ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలి:జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా




కర్నూలు, జూన్ 17 (శ్రీచక్ర): చట్ట ప్రకారం జీఎస్టీ సజావుగా చెల్లించేలా ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ లోని క్యాంప్ కార్యాలయంలో జీఎస్టీ అంశంపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించి పన్ను చెల్లింపు దారులు సక్రమంగా జీఎస్టీ చెల్లించేలా కమర్షియల్ టాక్స్ డిపార్ట్మెంట్ కు సహకరించాలని అధికారులను ఆదేశించారు.. రిజిస్టర్ చేసుకోకుండా వ్యాపారాలు చేసేవారు, కాంట్రాక్టర్లను రిజిస్ట్రేషన్ చేయించి జిఎస్టి పన్ను చెల్లించేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. జిఎస్టి చట్ట ప్రకారం డిఫాల్టర్ల ప్రాపర్టీస్ ను గుర్తించి, రికవరీ చేయించడంలో రెవిన్యూ శాఖ అధికారులు కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ల కు తగిన సహకారం అందజేయాలని ఆదేశించారు. అలాగే నకిలీ డాక్యుమెంట్ల తో అక్రమ రవాణా చేసే వారి విషయంలో మైనింగ్ శాఖ, రవాణా శాఖ అధికారులు కమర్షియల్ టాక్స్ డిపార్ట్మెంట్ తో సమన్వయంతో పని చేయాలని సూచించారు. అలాగే ఇంజనీరింగ్ శాఖలు ఆయా శాఖలకు సంబంధించిన కాంట్రాక్టర్లు జిఎస్టి పన్ను సక్రమంగా చెల్లించేలా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అదే విధంగా ప్రైవేట్ సంస్థలు, ఔట్సోర్సింగ్, ఇతర ప్రభుత్వ శాఖల్లో పని చేసే ఉద్యోగులు ప్రొఫెషనల్ టాక్స్ చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. ఆయా శాఖలకు సంబంధించి జీఎస్టీ పన్ను చెల్లింపు పై సంపూర్ణ అవగాహన కోసం సంబంధిత శాఖల అధికారులతో ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించాలని కలెక్టర్ కామాక్షియల్ ట్యాక్స్ అధికారులను ఆదేశించారు. ప్రతి నెల సమన్వయ సమావేశాన్ని నిర్వహిస్తా మని, ఆ లోపు ఆయా ప్రభుత్వ శాఖలు ఎందుకు సంబంధించి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు .సమావేశంలో కమర్షియల్ ట్యాక్స్ డిపార్ట్మెంట్ జాయింట్ కమిషనర్ సుధాకర్ రావు, డిప్యూటీ కమిషనర్ సురేష్, ఇంచార్జి డిఆర్ఓ వెంకటేశ్వర్లు, హౌసింగ్ పిడి చిరంజీవి, డ్వామా పిడి వెంకటరమణయ్య, పత్తికొండ ఆర్డీఓ భరత్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ నాగేశ్వరరావు, డీపీఓ భాస్కర్, గనుల శాఖ అధికారి రవిచంద్, డిటిసి శాంత కుమారి, తదితరులు పాల్గొన్నారు..

## బ్రిక్స్ శిఖరాగ్ర సభలో భారత దేశ ప్రతిష్టను పెంచిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

**రెడ్ల సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బైరెడ్డి శబరికి ఘన సన్మానం**






కర్నూలు, జూన్ 17 (శ్రీచక్ర): బ్రెజిల్ దేశంలోని బ్రెసిలియా నగరంలో ఇటీవల జరిగిన బ్రిక్స్ ( బ్రెజిల్, రష్యా, చైనా, భారత్, దక్షిణాఫ్రికా దేశాల కూటమి ) 11వ శిఖరాగ్ర సమావేశాలకు భారతదేశం తరుపున బ్రిక్స్ పార్లమెంటరీ మహిళా ఫోరమ్ కు నాయకత్వం వహించి భారతదేశ ప్రతిష్టను ఇనుమరింపజేసి, నంద్యాల ఖ్యాతిని ప్రపంచానికి చాటిన నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరికి ఘన స్వాగతం పలికి ఉమ్మడి కర్నూలు జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం, భారతీయ జనతా పార్టీ నారీమణులు, కర్నూలు బిల్డర్ అసోసియేషన్, వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు ఘన సన్మానం చేశారు. సోమవారం రాత్రి కర్నూలు నగరంలోని బివి రెడ్డి సమావేశ మందిరంలో అఖిల భారత రెడ్డి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి బిర్రు ప్రతాపరెడ్డి, దక్షిణ భారత బజరంగ్దళ్ కార్యనిర్వాహక్ టీ.ప్రతాపరెడ్డి, బనగానపల్లె బీజేపీ అసెంబ్లీ ఇంచార్జి బి వి సుబ్బారెడ్డిల ఆధ్వర్యంలో రెడ్డి సామాజిక వర్గం వారందరూ కలిసి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని సన్మానం అంతరం వారు మాట్లాడుతూ యువ పార్లమెంటరీ డాక్టర్ బైరెడ్డి శబరిని సత్కరించుకోవడం ఆనందదాయకంగా ఉన్నదన్నారు. నంద్యాల ఎంపీగా రాయలసీమ నుండి ఒక రెడ్డి బిడ్డ ఇంతటి గొప్ప స్థానం సంపాదించడం యావత్ రెడ్డి సామాజిక వర్గానికి గర్వకారణమన్నారు. బైరెడ్డి శబరి మీరు ఇంకా ఉన్నత పదవులు అజిష్టించాలని కోరికతో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో మీరు ఇంకా ఎదగాలని కోరుకుంటూ రెడ్డి సామాజిక వర్గం అంతా కూడా ఆశిస్తూ ఉన్నదన్నారు. సన్మాన గ్రహిత ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ మీరు చూపిన అభిమానం, ప్రేమ మరువలేనని, మీ నమ్మకాన్ని ఒమ్ము చేయనని, ఎంపీ గా, మీ బిడ్డగా నిరంతరం ప్రజా సేవ చేస్తానని, ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు మొదటి ప్రాధాన్యత ఇస్తానని, నన్ను సన్మానించిన అందరికి ప్రత్యేక ధన్యవాదములు అన్నారు.

## కేంద్ర మంత్రి ప్రహ్లాద జోషిని కలిసిన.. -జనసేన ఇన్ చార్జ్ లక్ష్మన్న



మంత్రాలయం, జూన్ 17,(శ్రీ చక్ర) : ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన మంత్రాలయం రాఘవేంద్ర స్వామి దర్శనానికి వచ్చిన కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషిని మంత్రాలయం జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి బి లక్ష్మన్న మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం వాల్మీకులను ఎస్టీలుగా గుర్తించాలని ప్రస్తుతం వాల్మీకుల ఎస్టీ బిల్లు కేంద్రంలో పెండింగులో ఉందని కేంద్ర మంత్రి కి వినవించారు. రాష్ట్రంలోని వాల్మీకుల స్థితిగతుల గురించి లక్ష్మన్న కేంద్రమంత్రి ప్రహ్లాద జోషి కి వివరిస్తూ మేము గత 40 సంవత్సరాలుగా పోరాటం చేస్తున్నామని రాష్ట్ర అసెంబ్లీలో వాల్మీకుల ఎస్టీ బిల్ అమోదం అయి కేంద్రానికి వెళ్లిందని, కేంద్రంలో పెండింగ్ లో ఉందన్నారు. ఇందుకు కేంద్ర మంత్రి ప్రహ్లాద జోషి సానుకూలంగా స్పందిస్తూ తప్పకుండా బిల్లును మోడీ దృష్టికి తీసుకువెళ్తామని హామీ ఇచ్చారన్నారు .కార్యక్రమంలో వాల్మీకి రాష్ట్ర ఉపాధ్యక్షులు, బిజెపి రాష్ట్ర నాయకులు జగ్గాపురం చిన్న ఈరన్న , బిజెపి జిల్లా అధ్యక్షులు రామకృష్ణ బిజెపి మంత్రాలయం నియోజకవర్గం ఇంచార్జ్ విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

## కూటమి పార్టీది వెన్నుపోటు పుస్తక ఆవిష్కరణ చేసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,



నందవరం ,జూన్ ,17( శ్రీ చక్ర):-ఎమ్మిగనూరు నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బుట్టా రేణుక ఆదేశాల మేరకు నందవరం మండల కేంద్రంలో వెన్నుపోటు పుస్తక ఆవిష్కరణ కార్యక్రమాన్ని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జే. శివారెడ్డి ఆధ్వరంలో మండలంలోని మూడు రోడ్ల కూడలిలో రాష్ట్ర మేధావుల ఫోరం సంయుక్త కార్యదర్శి కె.ఆర్. లక్ష్మీకాంత్ రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి వీరుపాక్షి రెడ్డి, జెడ్పీటీసీ నిఖిల్ చక్రవర్తి, మండల సీనియర్ నాయకులు కె.ఆర్. రామకోటేశ్వర్ రెడ్డి, నియోజకవర్గ ప్రచార విభాగ అధ్యక్షులు చాంద్ భాష, మండల ఉపాధ్యాయులు కోటేశ్వర్ రావు, మండల ప్రధాన కార్యదర్శి పేట శ్రీనివాస్ రెడ్డి తదితరులు పార్టీ శ్రేణులతో కలిసి వెన్నుపోటు పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఏడాది గడుస్తున్నా అమలు చేయకుండా ప్రజలకు వెన్నుపోటు పొడిచిన ఘనత కూటమి ప్రభుత్వానిదే అని విమర్శించారు. సంక్షేమ పాలనను విస్మరించి కచ్చ సాధన ధోరణితో కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తోందని వైకాపా శ్రేణులు ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి, సంక్షేమం పేరుతో అధికారంలోకి వచ్చి, అరాచక పాలనకు తెరలేపిన ప్రభుత్వం రాష్ట్రాన్ని హత్యలు, అత్యాచారాలు, నేరాలకు కేంద్రంగా మార్చిందని పేర్కొన్నారు. ప్రజలపై దాడులు చేసిన టీడీపీ నేతలపై ఒక్క కేసు కూడా నమోదు కాలేదని, వైయస్సార్ కాంగ్రెస్ నేతలపై పాత కేసులను తెరచి జైళ్లకు పంపిస్తూ ప్రజలను రెడ్ బుక్ పాలన పేరుతో భయభ్రాంతులకుగురిచేస్తున్నారనిఆరోపించారు.ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలైన పింఛన్ పెంపు, రైతు భరోసా, నేతన్న నేస్తం, నిరుద్యోగ భృతి, ఉచిత బస్సు సేవలు వంటి హామీలను పూర్తిగా విస్మరించిందని, హామీలు కేవలం మాటలకే పరిమితమైపోయాయని తెలిపారు. ఉచిత బస్సు సేవలు జిల్లాలకే పరిమితమై ఉండటం దారుణమని పేర్కొన్నారు. నాడు-నేడు, ఆరోగ్యశ్రీ వంటి ప్రజాప్రయోజన పథకాలు సక్రమంగా అమలుకావడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ఒకే ఏడాదిలో రూ.1.54 లక్షల కోట్ల అప్పు చేసిన ఈ ప్రభుత్వం ఒక్క సంక్షేమ పథకాన్ని కూడా పూర్తిగా అమలు చేయలేదని ఆరోపించారు. గతంలో కోవిడ్ వంటి సంక్షోభ సమయంలోనూ సంక్షేమంపై రాజీపడని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనను గుర్తు చేస్తూ, ప్రస్తుత ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని నాశనం చేసిందని విమర్శలు గుప్పించారు. ఇకనైనా కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాటలకు కట్టుబడి ఉండాలని, పాలనలో పారదర్శకత, ప్రజా అనుకూల ధోరణి పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నందవరం సర్పంచ్ తోట సావిత్రి, మిట్ట సోమాపురం సర్పంచ్ నరసింహులు, పెద్ద కొత్తిలి సర్పంచ్ శివన్న, ఎంపీటీసీ కోతి ఈరన్న, హెచ్. బాపురం హరి రెడ్డి, గురుజాల నరసింహ రెడ్డి, రాయిచోటి నరసింహ రెడ్డి, పల్లె శంకర్ రెడ్డి, చిన్న కొత్తిలి సోమన్న, జగ్గాపురం నరసరాజు,ఎల్లా గౌడ్,మిసలా సంపత్ గౌడ్,ధర్మపురం సుధాకర్,యువనాయకులు సూర్యప్రకాష్ రెడ్డి,ఇబ్రహీంపురం ప్రకాష్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

# ప్రజల అవసరం నిమిత్తం భవనాలను నిర్మించండి

## ఎంపీడీవో కు వినతి పత్రాన్ని అందజేసిన సిద్ధవరం యూత్ సభ్యులు



కోట జూన్ 17 (శ్రీ చక్ర): పంచాయతీ ప్రజల అవసరం నిమిత్తం కొరకు ఆరోగ్య ఒక్క కేంద్రాన్ని నిర్మించాలని అదేవిధంగా అసంపూర్తిగా ఉన్న ఐసిడిఎస్ భవనాన్ని తొలగించి అంగనవాడి భవనాన్ని నిర్మించాలని సిద్ధవరం పంచాయతీ సర్పంచ్ ఇంగిలాల.సుజాత ఆధ్వర్యంలో సిద్ధవరం గ్రామ యూత్ సభ్యులు స్థానిక ఎంపీడీవో దిలీప్ కుమార్ కు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా కోట ఎంపీడీవో కార్యాలయం వద్ద నాయకులు ఇంగిలాల రామయ్య,సిద్ధవరం యూత్ సభ్యులు విలేకరులతో మాట్లాడుతూ సిద్ధవరం గ్రామంలో ఆరోగ్య ఉపకేంద్రం శిథిలమైఉండడంతో దాన్ని తొలిగించారు.నూతన భవనం నిర్మాణం కొరకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.అంతేకాకుండా ఎస్ సి కాలనీ లో ఐ సి డి ఎస్ భవనం ను అసంపూర్తిగా నిర్మించారాని పిల్లలు దూరంగా ఉన్న కేంద్రంకు పోవడం ఇబ్బందికరంగా,ప్రమాదకరంగా ఉందని తెలిపారు.ఇప్పటికైనా ఎంపిడిఓ స్పందించి తక్షణమే డి ఎమ్ ఎఫ్ టి ద్వారా పీ హెచ్ సి,ఐసీడీ ఎస్ భవనాలును నిర్మించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిద్ధవరం పంచాయతీ సీనియర్ నాయకులు ఇంగిలాల రామయ్య,రామ్ మోహన్ రావు, మాజీ ఎంపిటిసి సురేంద్ర, ఏఆర్డీ సంస్థ సభ్యులు రామానుజన్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

### కడూరు క్రాస్ రోడ్డు నుండి చిన్న పాండూరు వరకు రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టి,గుంతలు పూడ్చండి.ప్రజా ప్రయోజనార్థం.. ఆన్లైన్ ద్వారా ప్రభుత్వం కు గుత్తి త్యాగరాజు విజ్ఞప్తి.

శ్రీచక్ర,వరదయ్యపాలెం,జూన్ 17తిరుపతి జిల్లా,వరదయ్యపాలెం మండలం లోని,కడూరు క్రాస్ రోడ్డు నుండి చిన్న పాండూరు వరకు రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టి, ప్రయాణీకులు పడే ఇబ్బందిని తొలగించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక నందు గుత్తి త్యాగరాజు ఆన్లైన్ ద్వారా ఇంటినుండే పిర్యాదు చేయడం జరిగింది.ప్రజలు కూడా ఆన్లైన్ ద్వారా తమ గ్రామాల్లోని సమస్యలను.. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాడానికి.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆన్లైన్ సౌకర్యం ను ఏర్పాటు చేసి ఉంది.ఈ అవకాశం ను ప్రజలు సద్వినియోగం చేసుకుని, గ్రామాల అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని,స్వర్ణ ఆంధ్ర సాధన కు కృషి చేయాలని గుత్తి త్యాగరాజు అన్నారు.

## జూన్ 19న ఐదువేల మందితో డిఎన్ఆర్ కాలేజీలో భారీ యోగా ప్రదర్శన..

యోగ వేదికను డిఎన్ఆర్ కాలేజీకి మార్పు..

యోగ అభ్యసన కార్యక్రమంలో పాల్గొననున్న అథ్లెటిక్స్, స్పోర్ట్స్ గ్రూప్స్, యూత్ గ్రూప్స్ .....జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి





భీమవరం జూన్ 17,( శ్రీ చక్ర)భీమవరం పట్టణంలో జూన్ 19న 5 వేల మందితో మెగా యోగాసనాల కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.మంగళవారం భీమవరం డిఎంఆర్ కాలేజ్ గన్నా బత్తుల క్రీడా మైదానాన్ని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి పరిశీలించారు. జూన్ 21న అంతర్జాతీయ యోగా కార్యక్రమాన్ని పురస్కరించుకొని యోగాంధ్ర కార్యక్రమాల్లో భాగంగా భీమవరం నందు జూన్ 19న మెగా యోగ ఈవెంట్ ను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మెగా యోగా ఈవెంట్ ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో చర్చించారు. యోగ కార్యక్రమంలో అథ్లెటిక్స్, స్పోర్ట్స్ గ్రూప్స్, యూత్ గ్రూప్స్ 5 వేల మంది పైబడి పాల్గొననున్నట్లు తెలిపారు. యోగ అభ్యాసనాలను నిర్వహించేందుకు అనువుగా అన్ని ఏర్పాట్లును త్వరితగతి పూర్తిచేయాలని అధికారులును ఆదేశించారు.ఈ సందర్భంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, భీమవరం ఆర్టీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, భీమవరం మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ ఎ.రాంబాబు, టౌన్ సర్వేయర్ ఎస్.రమాబాయి, తహసిల్దార్ రావి రాంబాబు, మున్సిపల్ ఇంజనీర్లు, తదితరులు ఉన్నారు.

# జగన్ అంటే నమ్మకం– చంద్రబాబు అంటే మోసం

### వైసీపీ మండల కన్వీనర్ పలగాటి.సంపత్ కుమార్ రెడ్డి..., మాజీ జెడ్పిటిసి ఉప్పల.ప్రసాద్ గౌడ్..., పాపా రెడ్డి.శశిధర్ రెడ్డి...,

కోట జూన్ 17 (శ్రీ చక్ర) : రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అంటే ప్రజలందరికీ నమ్మకమని, అదే ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అంటే ప్రజలను మోసం చేస్తున్నాడని కోట వైసీపీ మండల కన్వీనర్ పలగాటి.సంపత్ కుమార్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా మంగళవారం కోట క్రాస్ రోడ్డు నందుగల డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం దగ్గర జగన్ అంటే నమ్మకం– చంద్రబాబు అంటే మోసం పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోట మండల అధ్యక్షులు పలగాటి.సంపత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో మాజీ జడ్పిటిసి ఉప్పల. ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ ఐదు కోట్ల మంది రాష్ట్ర ప్రజలకు చంద్రబాబు నాయుడు గారు అలివి గాని హామీలు ఇచ్చి ఎస్సీ ఎస్టీ బీసీలకు వెన్నుపోటు పొడిచారన్నారు 143 హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఏ ఒక్క హామీని సంపూర్ణంగా అమలువరచలేదన్నారు.రెడ్ బుక్ పేరుతో అశాంతి,అరాచకం,ఆటవిక పాలన,మహిళలు బాలికలపై అఘాయిత్యాలు వేధింపులు అన్యాయాలు జరుగుతున్నాయన్నారు. ప్రశ్నించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులపై సోషల్ మీడియా యాక్టివిస్టులపై కేసులు పెట్టి




జైళ్ల లో వేయడం జరుగుతుందన్నారు. చంద్రబాబు నాయుడు అందించే అరకొరసంక్షేమ పథకాలన్నీ గతంలో మా నాయకుడు జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పథకాలే నన్నారు.మా నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి గత ఐదు సంవత్సరాల పరిపాలనలో సంక్షేమం సమగ్ర అభివృద్ధి అధికార వికేంద్రీకరణ,గ్రామ స్వరాజ్యం వాలంటీర్లతో ఇంటింటికి సేవలు,విద్య వైద్యం వ్యవసాయం,మహిళా సాధికారత అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత మా నాయకుడు జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. 2,70,000 వేల కోట్లకు పైగా సంక్షేమ పథకాలు అందించి ప్రజల మెచ్చిన నాయకుడిగా నిలిచిపోయాడన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం రోజులలోపే ప్రజల విశ్వాసం కోల్పోయింది అన్నారు.రాబోవు రోజుల్లో ప్రజల పక్షాన నిలబడి పోరాటాలు చేసి ప్రజల మన్నలను పొంది ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోట మండల అధ్యక్షులు పలగాటి. సంపత్ కుమార్ రెడ్డి,పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర కార్యదర్శి పాదర్తి. రాధాకృష్ణారెడ్డి,జడ్పిటిసి దాసరి. కోటయ్య, చిల్లకూరు.సాయి ప్రసాద్ రెడ్డి, నాగూర్ రెడ్డి,షనీల్ రెడ్డి,పేట రాజారెడ్డి, శశిధర్ రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోట మండల జాయింట్ సెక్రెటరీ,పాములు. సురేంద్ర,బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కనుపూరు జగదీష్,ఉలస.కస్తూరయ్య యాదవ్,సుధా రెడ్డి,పరంధామ రెడ్డి, చంద్రారెడ్డి,మల్లి శీనయ్య,జరుగుమల్లి బుజ్జయ్య,పాముల పెంచలయ్య ,తూపిలి నాగరాజు,కర్లపూడి పెంచలయ్య, శేషారెడ్డి,తన్నమాల కోటారెడ్డి, భక్తవత్సల రెడ్డి,పరందామరెడ్డి, చంద్రారెడ్డి,పలువురు సర్పంచులు ఎంపీటీసీలు,వైఎస్ఆర్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# మామిడికాయలు పక్వానికి వచ్చాకే గుజ్జు తయారీ పరిశ్రమల వద్దకు తీసుకురండి

### మామిడికాయల రైతులను ఇబ్బంది పెట్టకండి :జిల్లా కలెక్టర్ డాక్టర్.ఎస్. వెంకటేశ్వర్

శ్రీచక్ర,నారాయణవనం,జూన్ 17.మామిడికాయలు పక్వానికి వచ్చాకే గుజ్జు తయారీ పరిశ్రమల వద్దకు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్. ఎస్.వెంకటేశ్వర్ రైతులకు సూచించారు.మంగళ వారం మధ్యాహ్నం కె.వి.బి.పురం మండల కేంద్రంలోని శ్రీ దేవరాజ ఆగ్రో ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్,నారాయణవనం లోని టాసా ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్,పుత్తూరు మండలం,పరమేశ్వర మంగళం లోని లియోన్ ఫుడ్ ప్రోడక్ట్స్ లకు చెందిన మామిడి పండ్ల గుజ్జు తయారీ పరిశ్రమ కేంద్రాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయా పరిశ్రమల కేంద్రాల వద్ద తోతాపురి మామిడికాయలు తీసుకుని వచ్చి వేచి ఉన్న రైతులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,తోతాపురిమామిడికాయలు పక్వానికి వచ్చాకే గుజ్జు తయారీ పరిశ్రమల వద్దకు తీసుకురావాలని రైతులకు సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గుజ్జు పరిశ్రమ తయారీ దారులు ఇచ్చే ధరలతోపాటు ఒక కేజీకి నాలుగు రూపాయల చొప్పున సబ్సిడీని కూడా ప్రభుత్వం రైతులకు అందిస్తుందన్నారు.ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీని రైతుల ఖాతాలో నేరుగా జమ చేయడం జరుగుతుందన్నారు.అలాగే పరిశ్రమల యాజమాన్యం సైతం రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రైతులు తీసుకువచ్చిన తోతాపూరి మామిడి కాయలను ముందుగా తీసుకు వచ్చిన వారికి ముందుగా టోకెన్లు జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఎకరాలతో సంబంధం లేకుండా రైతులు పండించిన మామిడికాయలను పూర్తిగా మామిడి గుజ్జు తయారు చేసే పరిశ్రమలు రైతుల నుండి తీసుకునేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు.ప్రతి పరిశ్రమ వద్ద ఉద్యానవన శాఖ అధికారులను,రెవెన్యూ అధికారులను షిఫ్టుల వారీగా పర్యవేక్షించేలా ఆదేశాలు జారీ చేశామన్నారు.అలాగే పండ్ల పరిశ్రమల వద్ద రైతులు తీసుకువచ్చిన కాయలకు పూర్తిస్థాయి భద్రత కల్పించేలా చర్యలు తీసుకోవాలని పోలీసులకు సూచించారు.కొన్ని పరిశ్రమల యాజమాన్యాలు తమ వద్ద సరుకును తీసుకుంటున్నారని,కానీ వారు కేజీకి ఇచ్చే ధరను తెలపడం లేదని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.ఈ అంశంలో ప్రతి కేజీకి 8 రూపాయలు చొప్పున ధరను చెల్లించాలని రాష్ట్రప్రభుత్వం మామిడిపండ్ల గుజ్జు తయారీ పరిశ్రమ దారులకు తెలియజేసిందని అయితే వారు ప్రస్తుతం ప్రతి కేజీకి 6 రూపాయలు చొప్పున ఇస్తున్నారని మరి కొన్ని రోజులలో ప్రభుత్వం చెప్పే ధరకు వారు ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.మామిడిపండ్ల గుజ్జు తయారీ పరిశ్రమ దారులవద్ద గత సంవత్సరంలో సేకరించిన మామిడి పండ్ల గుజ్జు నిల్వలు అలానే ఉన్నాయని,అయితే రైతుల ఇబ్బందులను గమనించిన రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత పరిశ్రమ యాజమాన్యాలతో మాట్లాడి రైతుల నుండి మామిడికాయలు సేకరించేలా వారిని ఒప్పించిందన్నారు.ఈ కార్యక్రమంలో కేవీబి పురం ఎంపీడీవో మాలతి,డిటి వసంత రాజ్,ఆర్.ఐ కరుణాకర్,విఆర్వోలు గురు ప్రసాద్,లోకేశ్వరమ్మ,చెంగల్ రాయులు నారాయణవనం మండల ఎంపీడీవో అరుణ,తహసిల్దార్ జయ రాములు,అగ్రికల్చర్ అధికారి శోభారాణి,విఎఏ విష్ణు ప్రియ,విహెచ్ఎ మోహన్ రాజ్,విఆర్వోలు ఓంకార్,పురుషోత్తం,పుత్తూరు ఎంపీడీవో కే.రమేష్,తహసిల్దార్ వెంకటేశ్వర్లు,హార్టికల్చర్ అధికారి సౌజన్య,ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు మేలు చేయడమే వికసిత్ భారత్ లక్ష్యం...!

### సేవ,సుపరిపాలన, పేదల సంక్షేమానికి పెద్దపీట మహిళలు,రైతులు,యువతకు ప్రాధాన్యత మోదీ11 సంవత్సరాల సుపరిపాలనపై ముళ్లపూడి రేణుక

రామచంద్రపురం, జూన్ 17( శ్రీచక్ర)దేశంలో పేదలకు సుపరిపాలన అందిస్తూ మేలు చేయటమే వికసిత్ భారత్ ప్రధాన లక్ష్యం మని మాజీ మున్సిపల్ చైర్మన్ బిజెపి నాయకురాలు ముళ్ళపూడి రేణుక పేర్కొన్నారు.ఈమేరకు దేశంలో మోదీ11 సంవత్సరాల సుపరిపాలనలో బాగంగా దేశవ్యాప్తంగా జరుగుతున్న కార్యక్రమంలో భాగంగా మంగళవారంరామచంద్రపురం మండలం హసన్ బాద్ గ్రామంలో గ్రామ సర్పంచ్ , బిజెపి నేత నాగిరెడ్డి సతీష్ రావు ఆద్వర్యంలో బిజెపి రూరల్ అద్యక్షులు ఆకేటి శ్రీకృష్ణ అద్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యవక్త మాజీ మున్సిపల్ చైర్మన్ ముళ్లపూడి రేణుక, కోనసీమ జిల్లా అద్యక్షులు అడబాల సత్యనారాయణ, అనకాపల్లి ఇంచార్జ్ కర్రిచిట్టిబాబు,కిసాన్ సెల్ జాతీయ కార్యవర్గ సబ్యులు నల్లా పవన్ లు తదితరులు హాజరై మాట్లాడారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ 11 సంవత్సరాల వికసిత భారతదేశపు అమృతకాలం సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమానికి పెద్దపీట అని ప్రపంచ బ్యాంకు నివేదిక ప్రకారం దేశంలో పేదరికం ఐదు శాతం తగ్గిందని ఎన్డీయే కూటమిని ప్రభుత్వాన్ని ప్రజలు ఏవిధంగా ఆశీర్వదిస్తున్నారో దానికి జవాబుదారీతనంగా పరిపాలన ఉందన్నారు.భారతదేశపు ప్రజలు డిజిటల్ మాధ్యమాన్ని ఉపయోగించుకున్న కారణంగా అవినీతి రహిత పాలన అందించేలా దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధి చేసుకొని , జర్మనీని అధిక మించి ప్రపంచ స్థాయిలో 4వ స్థానంలోకి వెళ్లామన్నారు. త్వరలో జపాన్ను దాటి మూడోవ స్థానంలోకి చేరడానికి ప్రయత్నం చేస్తున్న ప్రధాని మోడీ పాలనపై ప్రతి ఏడాది లాగే ప్రోగ్రెస్









కార్డ్ ఇస్తున్నామని తెలిపారు.దేశంలో పేదలకు మేలు చేయడమే వికసిత్ భారత్ లక్ష్యంగా బిజెపి 11 ఏళ్లలో అవినీతి జరిగిందని ప్రధాని మోడీ వేలెత్తి చూపించు కోలేదున్నారు. భారతదేశంలో 80 కోట్ల మందికి రేషన్ అందిస్తున్నామని.హ, ప్రపంచ బ్యాంకు నివేదిక ప్రకారం దేశంలో పేదరికం ఐదు శాతం తగ్గింది అని 2047 నాటికి మనం వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకోవాలనే సంకల్పంతో ముందుకు వెళుతున్న ట్లు పేర్కొన్నారు. గతంలో కేవలం 7 కోట్ల మంది మాత్రమే బ్యాంకింగ్ రంగానికి దగ్గరగా ఉండేవారని. ప్రస్తుతం 52 కోట్ల మందికి సేవలు అందుతున్నాయి న్నారు. దేశవ్యాప్తంగా 15 కోట్ల మందికి జలజీవన్ మిషన్ కింద మంచినీటి సరఫరా జరుగుతోందని తెలిపారు. అనంతరం బిజెపి శ్రేణులు ప్రతిజ్ఞ చేసారు ఈసంధర్భంగా గ్రామంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో వికసిత్ భారత్ ప్రోగ్రామ్ ఇంచార్జ్ లు సలాది వీరబాబు,చుండ్రు సాయిరాం భార్గవ్ డా బిఆర్ అంబేద్కర్ కోనసీమజిల్లా బిజెపి ఉపాధ్యక్షులు కోనసత్యనారాయణ, బీజేపీ సీనియర్ నాయకులు దొంతంశెట్టి ఓం ప్రకాష్, నియోజకవర్గ కోకన్వీనర్ సలాది శేఖర్, బీజేపీ ఓబీసీ అధ్యక్షులు ఇంధన సత్యనారాయణ,హసన్ బాద్ గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ,వార్డ్ సభ్యులు మహిళలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

## జగన్ అంటే నమ్మకం.. చంద్రబాబు అంటే మోసం పుస్తక ఆవిష్కరణ...!

రామచంద్రపురం మండల వైసీపీ పార్టీ అధ్యక్షుడు ఆధ్వర్యంలో పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం.రాబోయే ఎన్నికలులో మళ్ళీ వైసీపీదే అధికారం.రామచంద్రపురం, జూన్ 17(శ్రీచక్ర) రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ ,ఆయన తనయుడు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు, రామచంద్రపురం నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్ ఆదేశాలు మేరకు రామచంద్రపురం మండల వైసీపీ పార్టీ అధ్యక్షుడు పోలినాటి వరప్రసాద్ ఆధ్వర్యంలో జగన్ అంటే నమ్మకం చంద్రబాబు అంటే మోసం అనే పుస్తకం ఆవిష్కరణ జరిగింది. ఈమేరకు మంగళవారం రామచంద్రపురం మండలం హాసన్ బాధ శెట్టిబలిజి కల్యాణమండపం నందు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్బంగా మండల అధ్యక్షులు పోలీనాటి వరప్రసాద్ మాట్లాడుతూ మాజి ముఖ్యమంత్రి వైస్ జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను సంవత్సర కాలంలోనే అమలు చేసిన నాయకుడని, భారత దేశ చరిత్రలో ఎన్నకలులో ఇచ్చిన హామీలులో నవరత్నాలు అనే పథకాలతో పాటు అనేక సంక్షేమ పథకాలు అమలుచేసిన ఒకే ఒక ముఖ్య మంత్రిగా జగన్ నిలిచారని పేర్కొన్నారు. అందకే జగన్ అంటే నమ్మకం,బాబు అంటే మోసం అనే పుస్తకం ఆవిష్కరణ ద్వారా ప్రజలులోకి వెళ్లే విధంగా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. చంద్రబాబు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా, ప్రజలను తనకున్న ఎల్లో మీడియా ద్వారా ప్రజలును ప్రక్కదోవ పట్టిస్తున్నారే తప్ప అమలు చేసే విధానం లేదని అందుకే చంద్రబాబు అంటే మోసం అని అన్నారు.అలాగే మండల ఎంపిపి అంబటి భవాని మాట్లాడుతూ చంద్రబాబు ఇచ్చిన హామీలలో మహిళలుకు ఉచిత బస్ అని చెప్పి నేటికీ అమలు చేయకుండా తాత్సారం చేస్తున్నారని ఎద్దేవా చేశారు, నాడు మాజి ముఖ్య మంత్రి జగన్ ప్రవేశపెట్టిన అమ్మవడి అనే పథకానికి పేరు మార్చి తల్లికి వందనం అని పెట్టి 15 వేలరూపాయలు కాకుండా 13 వేలు వేసి మహిళలును మోసం చేసిన గనుడు చంద్రబాబు అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైసీపీ అధికార ప్రతినిధి పేమ్మిరెడ్డి మురళి చంద్రబాబుపై సెటర్లు వేశారు.అందులో ముఖ్య మైన అంశం రైతులకు రైతు భరోసా

### బాబు మోసాలును ప్రజలులోకి తీసుకెళ్లే ప్రయత్నం భారత దేశ చరిత్రలో ఇచ్చిన హామీలు నెరవేర్చిన మాజీ ముఖ్యమంత్రి జగన్



అమలు చేయకుండా జాప్యం చేస్తూ,నిరుద్యోగ భృతి మరియు అలానే ఉద్యోగాలు కల్పించడంలో చంద్రబాబు ఎన్నికలులో చెప్పిన మాటలు అన్ని కూడా అబద్ధం అని ప్రజలు తెలుసుకున్నారని రాబోయే ఎన్నికలులో కూటమి ప్రభుత్వంకి కచ్చితంగా బుద్ధి చెపుతారన్నారు.ఈ కార్యక్రమంలో రామచంద్రపురం మండలంలో గ్రామాల సర్పంచ్ లు,ఎంపీటీసీలు, వైయస్సార్ సిపి నాయకులు కార్యకర్తలుకు వాసంశెట్టి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు .

## ఏడాది సంబురాల్లో కనిపించని కమలం

విజయవాడ, జూన్ 17, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది అయింది. ఈ ఏడాది కాలంలో జరిగిన పాలనపై రాష్ట్ర ప్రభుత్వం సంబరాలకు సిద్ధమైంది. ప్రధానంగా ప్రజలను కలుసుకోవడం ప్రజల సంతృప్తిని లెక్క వేసుకోవడం వారికి అనుకూలంగా మళ్లీ కార్యక్రమాలు నిర్వహించడం అనేది రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం. అయితే కూటమి పార్టీలుగా విజయం దక్కించుకున్న వాటిలో బీజేపీ కీలకమైంది. కేంద్రంలో ఈరోజు మోడీ ప్రభుత్వం ఏర్పడడానికి రాష్ట్రంలో ఏర్పడిన చంద్రబాబు ప్రభుత్వం అత్యంత ముఖ్యమైనది. ఇది అందరికీ తెలిసిందే.ఇలాంటి సమయంలో కేంద్రంలో కూటమి ప్రభుత్వాన్ని బలపరుస్తున్న చంద్రబాబుకు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వాన్ని బలపరచాలన్నటువంటి ఆలోచన బిజెపికి రాకపోవడం చాలా శోచనీయం. ఎందుకంటే రాష్ట్రంలో ప్రభుత్వం ఏడాదిపాలనపై కార్యక్రమాలను నిర్వహిస్తున్నా.. బిజెపి నాయకులు ఎక్కడా కనిపించడం లేదు. ముఖ్యంగా తల్లికి వందనం వంటి పథకాన్ని అమలు చేసినప్పుడు కూడా దీనిపై ఒక్కరంటే ఒక్కరు కూడా స్పందించలేదు. దీనివల్ల అనేకమంది మహిళలకు లబ్ధి జరుగుతోందని ఒక ప్రెస్ మీట్ గాని ఒక ప్రకటన గాని విడుదల చేయలేదు.అలాగే పింఛన్ల పెంపు, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం వంటి వాటిపై కూటమీ పాలకులు ఒకవైపు ప్రకటనలు చేస్తున్న బిజెపి పక్షాన ఎవరు నోరు ఎత్తటం లేదు. మరి దీన్ని ఎలా చూడాలి? ఏ విధంగా అర్థం చేసుకోవాలి అంటే రేపు ఏదైనా ప్రజల్లో అసంతృప్తి రగిలి అసంతృప్తి కారణంగా విమర్శలు చేస్తే మా తప్పులేదు అని తప్పించుకునే దారి బిజెపిలో కనిపిస్తోందా? లేకపోతే రేపు రాష్ట్ర ప్రభుత్వం అప్పులు చేస్తే దానికి మాకు సంబంధం లేదు మేము నిమిత్త మాత్రులం అని తప్పించుకునే దారి కనిపిస్తోందా అంటే అవునని అంటున్నారు పరిశీలకులు.కూటమి ప్రభుత్వంలో ఏం చేసినా అది మూడు పార్టీలకు వర్తిస్తుంది. రేపు ఓట్లు అడిగే విధానాన్ని పరిశీలిస్తే మూడు పార్టీల పరంగానే ప్రజల్లోకి వెళ్లాలి. మూడు పార్టీల పరంగానే ప్రజలను ఓట్లు అభ్యర్థించాలి. ఈ విషయంలో బిజెపి నాయకులు అనుసరిస్తున్న ధోరణి ప్రధానంగా చర్చగా మారింది. ఇది సరికాదని ప్రజల్లోకి రావాలనేది కూటమి పార్టీలకు చెందిన సీనియర్ నాయకులు సూచిస్తున్నారు. నిజానికిగత ఎన్నికల్లో విజయంఉన్నా వచ్చే ఎన్నికల నాటికి ఈ ఐదేళ్ల పాలనను చూసి మాత్రమే ప్రజలు ఓటేస్తారు తప్ప జగన్ పై విమర్శలు చేయడం ద్వారా ఓట్లు ఎంతవరకు పడతాయి అనేది చూడాలి.కాబట్టి మళ్ళీ ఎన్నికల్లో విజయం దక్కించుకోవాలన్నా.. మళ్లీ ఎన్నికల్లో మెజారిటీ ఓట్లు సాధించాలన్నా కూడా అందరూ కలిసికట్టుగా సంయుక్తంగా ప్రజల మధ్య ఉండడం ప్రజల సమస్యలు పట్టించుకోవడం ముఖ్యం. సంతృప్తిని కూడా అంచనా వేసుకోవడం వంటివి బిజెపి నాయకులు కూడా చేయాల్సిన అవసరం ఉందనేది పరిశీలకులు చెబుతున్న మాట. మరి కమల నాథులు ఏమంటారో చూడాలి.

## పహల్గమ్ లో పెరుగుతున్న రద్దీ

శ్రీనగర్, జూన్ 17, జమ్మూ కశ్మీర్‌లోని పహల్‌గామ్‌లో జరిగిన ఉగ్రదాడి తరువాత అక్కడి పర్యాటక ప్రదేశాలన్నీ మూతపడ్డాయి. భద్రతా చర్యల కారణంగా మూసివేసిన పర్యాటక ప్రాంతాలను జమ్మూకశ్మీర్ ప్రభుత్వం మళ్లీ తెరిచింది. దాదాపు రెండు నెలల తర్వాత పహల్‌గామ్ పరిసర ప్రాంతాల్లో పర్యాటకుల రద్దీ కనిపిస్తోంది. రహదారులపై వాహనాలు తిరుగుతున్నాయి. మార్గమధ్యంలో ప్రజలు ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూ సెల్ఫీలు దిగుతున్నారు. పహల్గాంతో సహా చుట్టు పక్కల ప్రాంతాలకు పర్యాటకుల తాకిడి పెరిగింది. పర్యాటకుల రద్దీతో పలు చోట్ల వాహనాల రద్దీ ఏర్పడింది. పర్యాటక శాఖ పునరుద్ధరణకు చర్యలు వేగవంతం చేసింది. జమ్మూ-కశ్మీర్‌లో ఎలాంటి వాతావరణ పరిస్థితులు ఉన్నప్పటికీ ఎప్పుడూ పర్యాటకులతో రద్దీగా ఉండేది. అక్కడి స్థానికులు దాదాపు టూరిజం మీదనే ఆధారపడి జీవిస్తున్నారు. కానీ, ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రవాద దాడి కాశ్మీర్ లోయలోని పర్యాటక రంగాన్ని తీవ్రంగా దెబ్బతీసింది. గతంలో మాదిరిగా ప్రస్తుతం పర్యాటకుల రావడంలేదని స్థానికులు చెబుతున్నారు.

## కార్పొరేట్ స్థాయిలో అంగన్‌వాడీల అభివృద్ధి : కలెక్టర్ జితేష్ వి పాటిల్



భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 17 : అంగన్‌వాడీ కేంద్రాలను కార్పొరేట్ స్థాయి వసతులతో అభివృద్ధి చేస్తున్నట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. పాత పాల్వంచలోని మండల ప్రాథమిక పాఠశాలలలో గల అంగన్‌వాడీ కేంద్రంలో "అమ్మ మాట ? అంగన్‌వాడీ బాట" కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పలకలు, పుస్తకాలు, బ్యాగులు, బూట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యుదీకరణ, త్రాగునీటి, మరుగుదొడ్లు వంటి మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. పిల్లలకు అవసరమైన ఆహారం, విద్య, ఆటపాటల వాతావరణం, ఆరోగ్యపరమైన జాగ్రత్తలు అన్నింటిని సమగ్రంగా అందిస్తున్నట్లు తెలిపారు.తల్లిదండ్రులందరూ తమ చిన్నారులను ఖరీదైన ప్రైవేట్ పాఠశాలలలో చేర్పించి ఆర్థిక భారాన్ని మోయాల్సిన అవసరం లేదన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లోనే ఆధునిక వసతులతో కూడిన విద్యాబోధన అందుబాటులో ఉన్నట్లు చెప్పారు. ముందు అంగన్‌వాడీలో చేర్పించి, తర్వాత ప్రభుత్వ పాఠశాలల్లో చదివించాలన్నారు.

# భారతీయ జనతా పార్టీ వికసిత్ భారత సంకల్ప కార్యక్రమం

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు -బొరగం వెంకటలక్ష్మి





జీలుగుమిల్లి జూన్ 17 ( శ్రీ చక్ర) జీలుగుమిల్లి మండలంలో వికసిత్ భారత సంకల్ప కార్యక్రమంలో మనమందరం పాల్గొనడం మనందరి భాగ్యం అని రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యురాలు వెంకటలక్ష్మి అన్నారు. భారతీయ జనతా పార్టీ వికసిత్ భారత్ సంకల్ప సభ కార్యక్రమాన్ని జీలుగుమిల్లి మండలం దర్భగూడెంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ భారతదేశ ప్రధాని సరాసరి పదకొండు సంవత్సరాలు పరిపాలించడం దేశ చరిత్రలో సువర్ణ అక్షరాలు తో లిఖించేదనిదని ఆమె అన్నారు. ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని నిలబెట్టిన ఘనత మోడీకి దక్కుతుందని అన్నారు. కరోనా టైంలో దేశ ప్రజల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవడం పాకిస్తాన్నికి తగిన గుణపాఠం చెప్పడంలోనూ, ప్రపంచ దేశాలలో భారత దేశ పతాకాన్ని ఎగరవేయడంలోనూ భారత ప్రధాని మోడీని మించిన వారు మరొకరు లేరని ఆమె అన్నారు. కాశ్మీర్లో జరిగిన సంఘటన గుర్తు చేస్తూ ఆపరేషన్ సింధూర్ ప్రపంచ దేశాలకు కనువిప్పు కలిగించిందని ఆమె అన్నారు. శత్రు దేశాలకు వెన్నులో వణుకు పుట్టిందని ఆమె అన్నారు. గ్రామ గ్రామాన వికసి భారత్ కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. బిజెపి జిల్లా నాయకులు వేమూరు శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశం గురించి అనేక విషయాలు వివరించారు.ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు గుడ్ల రాంబాబు, బిజెపి జిల్లా కార్యదర్శి చాట్రాతి ప్రసాదు, బిజెపి మండల మాజీ అధ్యక్షులు కే ఎల్ ఎం ప్రసాద్, ప్రధాన కార్యదర్శి సుబ్బారెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షులు రాలు కేతిరెడ్డి రాజకుమారి, బిజెపి మండల కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అనవసర రాద్ధాంతంతో వైసీపీ

విజయవాడ, జూన్ 17, ఇంటిలో తిరుగుతున్న ఫ్యాన్ కు బేరింగులు బాగుంటేనే దాని నుంచి నలుదిక్కులా గాలి వస్తుంది. శబ్ధం లేకుండా ఫ్యాన్ ఆహ్లాదాన్ని అందిస్తుంది. రాత్రి వేళ సుఖమయ నిద్రను అందిస్తుంది. ఫ్యాన్ లోని ఇతరత్రా పరికరాల కంటే బేరింగులే కీలక భూమిక పోషిస్తాయి. అలాంటి ఫ్యాన్ ను పట్టుకుని ఎన్నికల ప్రచారంలో వైసీపీ అదినేత, ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఫ్యాన్ ఇంటిలో ఉండాలి.. టీడీపీ గుర్తు సైకిల్ ఇంటి బయట ఉండాలి, ఇక జనసేన గుర్తు గ్లాసు సింకులో ఉండాలంటూ రిథమిక్ డైలాగులు చెప్పిన విషయం గుర్తుండే ఉంటుంది. అయితే ఇప్పుడు వైసీపీ పరిస్థితి చూస్తే? ఆ పార్టీ గుర్తు ఫ్యాన్ కే బేరింగులు పూర్తిగా పాడైపోయాయని చెప్పక తప్పదు.ఇక అసలు విషయంలోకి వస్తే? జగన్ అమలు చేసిన అమ్మ ఒడి మాదిరిగానే కూటమి సర్కారు ఇటీవలే తల్లికి వందనం పేరిట కార్యక్రమాన్ని ప్రారంబించింది. ఈ పథకంపై ఆది నుంచి కూడా తనదైన శైలి విమర్శలు గుప్పిస్తూ వస్తున్న వైసీపి ఎక్కడికక్కడ కూటమి పార్టీలను ప్రత్యేకించి టీడీపీని ఎద్దేవా చేసేందుకు వైసీపీ నేతలు చేయని యత్నం లేదంటే అతిశయోక్తి కాదు. ఈ విమర్శలన్నింటినీ తట్టుకుని మరీ కూటమి సర్కారు తల్లికి వందనాన్ని ఘనంగా ప్రారంభించింది. ముందుగా చెప్పినట్టుగా ఇంటిలో ఎంతమంది పిల్లలుంటే అంతమందికి తల్లికి వందనం పథకాన్ని అమలు చేస్తామన్న కూటమి మాట తప్పలేదు. ఫలితంగా ఒక్కో ఇంటిలో ఐదుగురు, ఆరుగురు, కొన్ని కుటుంబాల్లో అయితే ఏకంగా 12 మంది పిల్లలకూ ఈ పథకం అందింది.అయితే పథకం ప్రారంభం అయిన వెంటనే ఈ పథకం అమలు తీరుపై వైసీపీ తనదైన శైలి విమర్శలు గుప్పించడం మొదలు పెట్టింది. తల్లికి వందనం రూ.15 వేల అని చెప్పి రూ.13 వేలు మాత్రమే ఇచ్చారన్న వైసీపీ?మిగిలిన రూ.2 వేలు లోకేశ్ ట్యాక్స్ కింద లోకేశ్ ఖాతాలకు మళ్లాయని ఆరోపించింది. ఈ ఆరోపణలపై టీడీపీ చాలా వేగంగా రియాక్ట్ అయ్యింది.

# అక్కా చెల్లెళ్ల మధ్య పెరిగిన దూరం



కర్నూలు, జూన్ 17,ప్రముఖ రాజకీయ కుటుంబానికి చెందిన ఆ అక్కచెల్లెళ్ళ మధ్య ఏదో జరుగుతోందా? ఇబ్బంది వచ్చినప్పుడు కూడా కనీసం ఒకర్ని ఒకరు పరామర్శించుకోలేనంత అగాధం పెరిగిపోయిందా? సినిమా, రాజకీయం కలగలిసిపోయినట్టుగా ఉండే ఆ సిస్టర్స్ ఎవరు? వాళ్ళ మధ్య సఖ్యత లేదన్న అనుమానాలు ఇప్పుడెందుకు వచ్చాయి? నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ ఎమ్మెల్యే, మాజీ మంత్రి భూమా అఖిలప్రియను వివాదాలు చుట్టుముడతాయో? లేక ఆమే వివాదాలను వెతుక్కుంటూ వెళ్తారో తెలీదుగానీ? ఎప్పుడూ ఏదోఒక వివాదాస్పద టాపిక్‌తో చర్చల్లో వుంటున్నారు ఆమె. ఆ పరంపరలోనే? తాజాగా వివాదం ఆమె ఖాతాలో పడింది. కాకుంటే? ఈసారి ఇది మరింత తీవ్రమైనది, రక్త సంబంధానికి సంబంధించినదని చెప్పుకుంటున్నారు నియోజకవర్గంలో. దొర్నిపాడు మండలం డబ్ల్యూ గోవిందిన్నెలో జరిగిన ఓ కార్యక్రమానికి వెళ్ళారు అఖిల. అక్కడే? అనుకోకుండా స్పృహ తప్పి పడిపోయారామె. గోవిందిన్నెలో మూలపెద్దమ్మ దేవర గండ దీపం మోశాక స్పృహ తప్పి పడిపోయారు ఎమ్మెల్యే. ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స చేసి నంద్యాల ఆసుపత్రికి తరలించారు. మరుసటి రోజు వరకు అన్ని పరీక్షలు చేయించుకొని ఎలాంటి అనారోగ్యం లేదని నిర్ధారించుకున్న తర్వాత డిశ్చార్జ్ అయ్యారామె. అటు మూల పెద్దమ్మ దేవర ఉత్సవాలకు అఖిలప్రియ సొంత చెల్లెలు మౌనిక, ఆమె భర్త మంచు మనోజ్ కూడా వచ్చారు. అఖిల పెదనాన్న భూమా బ్రహ్మానంద రెడ్డి ఆహ్వానం మేరకు వాళ్ళు కూడా ఉత్సవాలకు హాజరయ్యారట. కానీ? బ్రహ్మానంద రెడ్డి ఇంటికి అఖిలప్రియ వెళ్ళలేదు. అది వేరే సంగతి. ఇక అఖిల స్పృహ తప్పి పడిపోయిన సమయంలో మౌనిక దంపతులు కూడా అదే ఊళ్ళో ఉన్నారట. కానీ? వాళ్ళు అదేమీ పట్టించుకోకుండా? అమ్మవారి దర్శనం చేసుకొని వెళ్లిపోయారు. అఖిల స్పృహ తప్పి పడిపోయి ఒక రోజంతా ఆసుపత్రిలో వున్నా? సొంత చెల్లి దంపతులు పరామర్శించక పోవడం చర్చనీయాంశమైంది. ఎమ్మెల్యే అఖిలను మంత్రి ఫరూక్, ఇతర ముఖ్య నేతలు, ఆళ్లగడ్డ టీడీపీ శ్రేణులు పెద్ద ఎత్తున ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు. అయినాసరే?. ఘటన జరిగినప్పుడు అక్కడికి దగ్గర్లోనే ఉన్న సొంత చెల్లి మౌనిక పరామర్శించకపోవడం ఏంటన్నది ప్రస్తుతం నంద్యాల పొలిటికల్ సర్కిల్స్‌లో బిగ్ క్వశ్చన్.ఆ మధ్య జరిగిన దివంగత భూమా శోభానాగిరెడ్డి వర్ధంతి కార్యక్రమానికి మౌనిక, మంచు మనోజ్ వెళ్లిన సందర్భంలోనూ అక్కచెల్లెళ్ళ మధ్య మాటలు లేవు. కేవలం భూమా ఘాట్ కు వెళ్లి నివాళులు అర్పించి అటు నుంచి ఆటే వెళ్లిపోయారు మౌనిక దంపతులు. అప్పుడు అఖిలప్రియ ఇంటికి వెళ్ళలేదట. రెండేళ్ల క్రితం కూడా ఇలాగే భూమా ఘాట్‌కు వెళ్లి అఖిలను కలవకుండానే మౌనిక దంపతులు వెళ్లిపోయారు. వాటన్నిటిని ఇప్పుడు జరిగిన తాజా ఎపిసోడ్‌తో పోల్చి చూసుకుంటున్నవాళ్ళు?. భూమా సిస్టర్స్ మధ్య సత్సంబంధాలు లేవా అని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారట. కొన్నేళ్లుగా ఇద్దరూ కలిసిన సందర్భాలు కూడా లేవట. దీంతో గ్యాప్ గట్టిగా ఉందనే ప్రచారం ఊపందుకుంది. వాస్తవంగా? భూమా కుటుంబానికి సంబంధించి ఇది వ్యక్తిగత విషయమే అయినా? రాజకీయ, సినీ రంగంతో ఉన్న సంబంధాల కారణంగా చర్చనీయాంశం అవుతోంది. అటు తనను పరామర్శించకుండానే మౌనిక, మనోజ్ దంపతులు వెళ్లిపోవడంపై అఖిలప్రియ కూడా ఆసక్తికర వ్యాఖ్యలు కూడా చేశారు. నేను కళ్ళు తిరిగి పడిపోయి హాస్పిటల్ లో ఉంటే? ఆ విషయం వదిలేసి పరామర్శలకు ఎవరు వచ్చారు, ఎవరు రాలేదని మాట్లాడుకోవడం కరెక్ట్ కాదంటూ అసంతృప్తి వ్యక్తం చేశారామె. చెల్లెలు తర్వాత ఫోన్లో అయినా పరామర్శించిందా అన్న విషయంలో మాత్రం క్లారిటీ ఇవ్వడం లేదు ఎమ్మెల్యే. ఈ విషయంలో మౌనిక వైపు వాదన మరోలా ఉందట. అఖిల ఆసుత్రిలో చేరే సమయానికి తాము అక్కడి నుంచి వచ్చేశామని, ఆమె పడిపోయిన విషయం తమకు తెలియదని మంచు మనోజ్ వ్యక్తిగత సిబ్బంది చెబుతున్నట్టు సమాచారం. మొత్తమ్మీద ఎమ్మెల్యే భూమా అఖిల అనారోగ్యం ప్రస్తుతం పొలిటికల్ కలర్ పులుముకుంటోంది. అక్క చెల్లెళ్ళ మధ్య ఏదో ఉందని ఊహాగానాలు పెరుగుతున్న క్రమంలో అలాంటిదేం లేదని ఇద్దరూ ఖండించకపోవడాన్ని ప్రత్యేకంగానే చూడాలంటున్నారు.

# టీడీపీకి కోవర్టుగా వాసుపల్లి



విశాఖపట్టణం, జూన్ 17, మాజీ ఎమ్మెల్యే కదలికలు అనుమానాస్పదంగా ఉన్నాయా? ఆయన మాటలు ఇప్పుడే ఎందుకు తేడాగా వినిపిస్తున్నాయి? మామీద మీ పెత్తనం ఏంటి? ఎక్కువ చేస్తే? పార్టీ ఆఫీస్ మెట్లు కూడా ఎక్కబోమని ఎందుకు అంటున్నారు? చచ్చేదాకా వైసీపీలోనే ఉంటానని ఒకవైపు చెబుతూనే? మరోవైపు స్వరం మారుస్తున్న ఆ మాజీ ఎవరు? ఆయనకు వచ్చిన ఇబ్బంది ఏంటి? ఉత్తరాంధ్ర వైసీపీలో ఒక్కొక్కటిగా అసమ్మతి స్వరాలు పెరుగుతున్నాయా అంటే? అవును, అలాగే కనిపిస్తోందంటున్నారు పొలిటికల్ పండిట్స్. అందుకు తాజా ఉదాహరణగా? విశాఖ దక్షిణ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్‌ని చూపిస్తున్నారు. అంతకు ముందు సంగతి ఎలా ఉన్నా?. ఇటీవల వెన్నుపోటు దినం పోస్టర్ ఆవిష్కరణ వేదికగా ఆయన అన్న మాటలు, లేవనెత్తిన ప్రశ్నలు చర్చనీయాంశం అవుతున్నాయి. ఉత్తరాంధ్ర కో ఆర్డినేటర్ వ్యవస్థ పార్టీ అధినేతకు, తమకు మధ్య అడ్డుగోడగా మారిందన్న మాటల చుట్టూ రకరకాల విశ్లేషణలు పెరుగుతున్నాయి. గతంలో ఆ పోస్ట్‌లో ఉన్న విజయసాయిరెడ్డి చర్యలవల్ల ఒక్కో నియోజకవర్గంలో కనీసం 10వేల ఓట్లు కోల్పోయామన్న రాజకీయ సూత్రీకరణను తెరపైకి తెచ్చారు వాసుపల్లి. అలాంటి వ్యవస్థ ఇప్పటికీ అవసరమా?? అన్న అభిప్రాయంతో?. ప్రస్తుత కో ఆర్డినేటర్ కన్నబాబును కోట్ చేస్తూ? మాట్లాడ్డాన్ని కాస్త తేడాగానే చూస్తున్నాయట వైసీపీ వర్గాలు. ఇప్పుడు కూడా పాత పద్ధతులనే కొనసాగిస్తామని చెబితే? పార్టీ ఆఫీసులోకి కూడా అడుగు పెట్టబోనంటూ?. తీవ్రమైన వ్యాఖ్యలే చేశారు మాజీ ఎమ్మెల్యే. దీంతో వాసుపల్లి ఆలోచన ధోరణి వైసీపీ లో విస్తృత చర్చ జరుగుతోందట. ఓవైపు కూటమి ప్రభుత్వం ఏడాది వైఫల్యాలపై పోరాటానికి సమాయత్తం అవుతున్న టైంలో?. వాసుపల్లి లాంటి వాళ్ళు పాత చేదు జ్ఞాపకాలతోనే సహవాసం చేయడం ఏంటని మాట్లాడుకుంటున్నాయట పార్టీ వర్గాలు. ఇక్కడ టీడీపీతో పోలిక తీసుకురావడం మరింత ఇబ్బంది మారిందట వైసీపీ నాయకత్వానికి. వాసుపల్లి గణేష్ రాజకీయంగా ఎదిగింది, రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచింది టీడీపీలోనే. 2014, 2019లో విశాఖ దక్షిణ స్థానం నుంచి గెలిచారాయన. ఆ సమయంలో నేరుగా చంద్రబాబుతో మాట్లాడే అవకాశం ఉండేదని?కానీ? వైసీపీ అధికారంలో ఉన్నా?ప్రతిపక్షం లో కూర్చున్నా?. నియోజకవర్గ సమస్యల గురించి పార్టీ అధ్యక్షుడు జగన్‌కు నేరుగా రిపోర్ట్ చేసే అవకాశం లేకుండా పోయిందని, అదే అతిపెద్ద సమస్య అంటున్నారట ఈ మాజీ.వాస్తవానికి 2024 ఎన్నికల ఫలితాలు మిగిలిన నియోజకర్గాలతో పోలిస్తే వాసుపల్లికి అతిపెద్ద షాక్. జనసేన పోటీ చేయడం, ప్రత్యర్థి వంశీకృష్ణ పొరుగు నియోజకవర్గం నుంచి రావడం, రెండు సార్లు గెలిచిన తన అనుభవం అన్నీ కలిసొచ్చి స్వల్ప మెజారిటీతో అయినా.. బయటపడతానని అనుకున్నారట ఆయనకానీ? ఆ అంచనాలను తల్లకిందులు చేస్తూ? ఎమ్మెల్యే వంశీకృష్ణ యాదవ్ 64వేలకు పైగా మెజార్టీతో గెలవడం చూసి వాసుపల్లి నిజంగానే షాకయ్యారన్నది లోకల్ వాయిస్. ఆ తర్వాతనే ఆయన పార్టీలోని అత్యంత కీలకమైన వ్యవస్థని టార్గెట్ చేస్తూ మాట్లాడటం యాధృచ్ఛికం కాకపోవచ్చని అంచనా వేస్తున్నారు విశ్లేషకులు. 2019లో టీడీపీ నుంచి గెలిచి ఏడాది కాలానికే జెండా పీకేశారు ఈ మత్స్యకార నేత. వైసీపీ అధినాయకత్వం సాదరంగా స్వాగతించినప్పటికీ నియోజకవర్గ రాజకీయాలు కంట్లో నలుసుగా మారాయట. అప్పటి వైసీపీ నేత, బ్రాహ్మణ కార్పొరే షన్ మాజీ చైర్మన్ సీతంరాజు సుధాకర్ వర్సెస్ వాసుపల్లిగా వ్యవహారం నడిచేది. అప్పటి పార్టీ ముఖ్యనేత విజయ సాయిరెడ్డి ప్రమేయంతోనే తాను ఇబ్బంది పడాల్సి వచ్చిందన్న అభిప్రాయం ఆయనలో ఉందట. ఇక ఎన్నికలకు ముందు సుధాకర్ పార్టీ మారిపోయి దక్షిణ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ అయ్యారు. ఇక దక్షిణ నియోజకవర్గం వైసీపీలో తనకు ఇబ్బంది లేదనుకుంటున్న టైంలో చేసిన తాజా వ్యాఖ్యలు ఇప్పుడు పార్టీలో కలకలం రేపుతున్నాయి. ఇప్పుడు ఆయన స్వరం ఎందుకు మారిందన్న చర్చలు జరుగుతున్నాయి. రాష్ట్రంలో అధికారం మారిన వెంటనే ఆయన తిరిగి కూటమికి దగ్గరవుతారని అనుకున్నారు అంతా. గణేష్ కుమార్ మాత్రం ప్రాణం వున్నంత వరకు వైసీపీలోనే నని తేల్చేశారు. అలాంటప్పుడు ఈ అసంతృప్త స్వరం ఎందుకంటే? అందుకు వేరే బలమైన కారణాలున్నా యన్న విశ్లేషణలు నడుస్తున్నాయి. విశాఖ దక్షిణంలో బలపడేందుకు మాజీ ఎమ్మెల్యే ద్రోణంరాజు శ్రీనివాస్ కుటుంబం ప్రయత్నం చేస్తోందట. అలాగే? ఒకరిద్దరు మాజీ ఎమ్మెల్యేలు కూడా యాక్టివేట్ అవుతున్నట్టు సమాచారం. వాళ్ళకు పార్టీలోని సీనియర్లు సహకరిస్తున్నారన్న అనుమానమే ఆయన అసహనానికి కారణం కావచ్చంటున్నారు. అందుకే కో ఆర్డినేటర్ వ్యవస్థను కూడా ప్రశ్నిస్తుండవచ్చన్నది ఓ వాదన. మొత్తం మీద వైసీపీలోని అత్యంత కీలకమైన వ్యవస్థ టార్గెట్‌గా వాసుపల్లి సంధించిన అసంతృప్తి అస్త్రం ఎన్ని మలుపులు తిరుగుతుందో చూడాలి.



# స్పోర్ట్స్ న్యూస్

## 4 రోజుల టెస్టుకు ఐసీసీ రెడీ.. 3 దేశాలకు మినహాయింపు !



ముంబై: వరల్డ్ టెస్టు చాంపియన్‌షిప్ కొత్త సైకిల్ ప్రారంభమైన విషయం తెలిసిందే. అయితే 2027-29 సిరీస్ కోసం ఐసీసీ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. చిన్న దేశాలకు టెస్టు మ్యాచ్‌లను నాలుగు రోజులే నిర్వహించాలన్న నిర్ణయాన్ని ఐసీసీ తీసుకున్నట్లు ఓ నివేదిక ద్వారా తెలుస్తోంది. అయితే ఇండియా, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ జట్లకు ఆ మినహాయింపు ఇచ్చినట్లు కూడా రిపోర్టులో వెల్లడించారు. లార్డ్స్‌లో కొన్ని రోజుల క్రితం డబ్ల్యూటీసీ ఫైనల్ జరిగిన విషయం తెలిసిందే. ఆ సమయంలో ఐసీసీ చైర్మెన్ జే షా దీనిపై చర్చించినట్లు తెలుస్తోంది. 4 రోజుల టెస్టు మ్యాచ్‌లకు ఆయన మద్దుత ఇచ్చినట్లు రిపోర్టులో తెలిపారు. 2027-29 సైకిల్‌కు ఆ విధానాన్ని మంజూరీ చేసినట్లు వెల్లడైంది. 2017లోనే ద్వైపాక్షికంగా నిర్వహించే సిరీస్‌లకు నాలుగు రోజుల టెస్టుకు ఐసీసీ అనుమతి ఇచ్చింది. గత నెలలో ఇంగ్లండ్, జింబాబ్వే మధ్య నాలుగు రోజుల టెస్టు జరిగింది. ఐర్లాండ్‌తోనూ 2019, 2023లో 4 డే టెస్టులు ఇంగ్లండ్ ఆడింది. సంప్రదాయకరమైన 5 రోజుల టెస్టును నిర్వహించేందుకు చాలా దేశాలు నిర్లిప్తంగా ఉన్నాయని, అయితే 4 రోజుల టెస్టులను నిర్వహించడం వల్ల.. మూడు టెస్టుల సిరీస్‌ను కేవలం మూడు వారాల్లోనే పూర్తి చేయవచ్చు అని రిపోర్టులో వెల్లడించినట్లు తెలుస్తోంది. 4 రోజుల మ్యాచ్‌ల్లో ఓవర్లను 98కి పెంచాలని భావిస్తున్నారు. 2025-27 వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్‌ను 5 రోజుల ఫార్మాట్‌లోనే ముగించనున్నారు. మంగళవారం శ్రీలంక, బంగ్లాదేశ్ టెస్టు సిరీస్‌తో ఈ కొత్త సైకిల్ ప్రారంభం అవుతోంది. 2025-27 సైకిల్‌లో మొత్తం 27 టెస్టు మ్యాచ్ సిరీస్‌లు ఉంటాయి. దీంట్లో 17 సిరీస్‌లు రెండేసి మ్యాచ్‌ల ఉంటాయి. మరో ఆరు సిరీస్‌ల్లో మూడేసి మ్యాచ్‌లు జరుగుతాయి. ఇంగ్లండ్, ఆస్ట్రేలియా, ఇండియా మధ్య మాత్రం అన్ని 5 టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌లు జరుగుతాయని రిపోర్టులో తెలిపారు.


## నేపాల్‌పై స్టన్నింగ్ విక్టరీ.. మూడవ సూపర్‌ఓవర్‌లో గెలిచిన నెదర్లాండ్స్ .. టీ20 చరిత్రలో తొలిసారి



గ్లాస్‌గోవ్: టీ20 క్రికెట్ చరిత్రలో తొలిసారి ఓ మ్యాచ్ మూడవ సూపర్ ఓవర్‌లో డిసైడ్ అయ్యింది. ట్రై సిరీస్‌లో భాగంగా నెదర్లాండ్స్, నేపాల్ మధ్య జరిగిన మ్యాచ్ తీవ్ర ఉత్కంఠ రేపింది. టీ20ల్లో ఓ మ్యాచ్ మూడవ సూపర్ ఓవర్లో నిర్ణయం తేలడం ఇదే మొదటిసారి. మూడవ సూపర్ ఓవర్‌లో మైఖేల్ లెవిట్ భారీ సిక్సర్ కొట్టి జట్టుకు విజయాన్ని అందించాడు. ఫస్ట్ బ్యాటింగ్ చేసిన నెదర్లాండ్స్ జట్టు 20 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 152 రన్స్ చేసింది. ఛేజింగ్‌లో నేపాల్ జట్టు చివరి ఓవర్‌లో 16 రన్స్ చేయాల్సి ఉంది. అయితే టెయిలెండర్ నందన్ యాదవ్ ఆఖరి రెండు బంతుల్లో బౌండరీలు కొట్టి స్కోర్లను సమం చేశాడు. మ్యాచ్ డ్రా కావడంతో సూపర్ ఓవర్‌కు వెళ్లింది. తొలి సూపర్ ఓవర్‌లో నేపాల్ 19 పరుగులు చేసింది. దాంట్లో కుసాల్ భుర్తల్ 18 రన్స్ చేశాడు. అయితే డచ్ ఓపెనర్ ఓదౌద్ అయిదో, ఆరో బంతిని భారీ షాట్లుగా మలిచాడు. అయిదో బంతిని సిక్సర్, ఆరో బంతికి ఫోర్ కొట్టి.. స్కోర్లను సమం చేశాడు. ఇక రెండో సూపర్ ఓవర్‌లో నెదర్లాండ్ ఫస్ట్ బ్యాటింగ్ చేసింది. దాంట్లో 17 రన్స్ స్కోర్ చేసింది. ఆ ఓవర్ కూడా రసవత్తరంగా సాగింది. కైల్ క్లెయిన్ వేసిన లాస్ట్ బంతిని.. దీపేంద్ర సింగ్ సిక్సర్ కొట్టడంతో ఆ ఓవర్ కూడా డ్రా అయ్యింది. దీంతో మూడో సారి షూట్‌ఔట్ ఓవర్‌కు వెళ్లారు. డచ్ ఆఫ్ స్పిన్నర్ జాచ్ లయన్ కాచెట్ తన ఓవర్‌లో తొలి నాలుగు బంతుల్లో రెండు వికెట్లు తీశాడు. నేపాల్ ఆ ఓవర్‌లో పరుగులు చేయలేకపోయింది. సింగిల్ అవసరం కాగా, ఫస్ట్ బంతికే లెవిట్ భారీ షాట్ కొట్టి జట్టుకు విజయాన్ని అందించాడు. టీ20 ట్రై సిరీస్ టోర్నీలో స్కాట్‌లాండ్ మూడవ జట్టుగా పోటీపడుతున్నది.

## 4 ఓవర్లలో 81 రన్స్.. అరంగేట్రంలోనే చెత్త రికార్డు!

ఐర్లాండ్ జట్టు ఫాస్ట్ బౌలర్ లియామ్ మెక్‌కార్తీ ఆదివారం వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచ్ ద్వారా అంతర్జాతీయ టీ20ల్లో అరంగేట్రం చేశాడు. లియామ్ మెక్‌కార్తీ టీ20 చరిత్రలోనే రెండో అత్యంత చెత్త బౌలింగ్ రికార్డును నమోదు చేశాడు. అయితే ఈ అరంగేట్ర మ్యాచ్ అతనికి ఓ పీడకలగా మారింది. ఐర్లాండ్‌లోని బ్రెడీ నగరంలో జరిగిన ఈ మ్యాచ్‌లో అతను వేసిన 4 ఓవర్ల కోటాలో ఏకంగా 81 పరుగులు ఇచ్చాడు. దీంతో టీ20లలో అత్యధిక పరుగులు సమర్పించుకున్న రెండో బౌలర్‌గా లియామ్ మెక్‌కార్తీ చెత్త రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. ఈ లిస్ట్‌లో గాంబియాకు చెందిన మూసా జోబర్తే 93 పరుగులతో మొదటి స్థానంలో ఉన్నాడు. జింబాబ్వేపై మూసా జోబర్తే ఈ చెత్త రికార్డును మూటగట్టుకున్నాడు. అతని తర్వాత లియామ్ మెక్‌కార్తీ రెండో స్థానంలో నిలిచాడు. ఈ మ్యాచ్‌లో ఐర్లాండ్ కెప్టెన్ పాల్ స్టిర్లింగ్ టాస్ గెలిచి మొదట బౌలింగ్ ఎంచుకున్నాడు. ఈ క్రమంలో వెస్టిండిస్ బ్యాటర్లు లియామ్ మెక్‌కార్తీని లక్ష్యంగా చేసుకున్నారు. ఈ మ్యాచ్‌లో వెస్ట్ ఇండీస్ జట్టు బ్యాటింగ్ చేస్తున్నప్పుడు, ఐదో ఓవర్‌లో లియామ్ మెక్‌కార్తీకి బౌలింగ్ అప్పగించారు. అతను వేసిన మొదటి రెండు బంతుల్లో షాయ్ హోప్ రెండు సిక్సర్లు కొట్టాడు. ఆ తర్వాత, నాలుగో, ఐదో బంతుల్లో ఈవిన్ లూయిస్ రెండు ఫోర్లు కొట్టాడు. అతని మొదటి ఓవర్‌లోనే వెస్ట్ ఇండీస్ జట్టు 21 పరుగులు చేసింది. అతని రెండో ఓవర్‌లో ఈవిన్ లూయిస్ ఒక సిక్స్, 3 ఫోర్లు కొట్టాడు. అదే ఓవర్ చివరి బంతికి షాయ్ హోప్ ఒక ఫోర్ కొట్టాడు. ఆ ఓవర్‌లో వెస్ట్ ఇండీస్ జట్టు 24 పరుగులు చేసింది. తర్వాత అతని మూడో ఓవర్‌లో 18 పరుగులు వచ్చాయి. అతని చివరి ఓవర్‌లో ఒక ఫోర్, రెండు సిక్సర్లు కొట్టబడ్డాయి. దీని ద్వారా లియామ్ మెక్‌కార్తీ నాలుగు ఓవర్లలో 81 పరుగులు సమర్పించుకున్నాడు. దీనికి ముందు, గాంబియా దేశానికి చెందిన మూసా జోబర్దే 4 ఓవర్లలో 93 పరుగులు ఇచ్చాడు. ఈ చెత్త రికార్డును జింబాబ్వే జట్టుతో జరిగిన మ్యాచ్‌లో అతను సాధించాడు. ఇదే అంతర్జాతీయ టీ20 క్రికెట్‌లో అత్యంత చెత్త బౌలింగ్ ప్రదర్శనగా ఉంది. ప్రస్తుతం ఐర్లాండ్ జట్టు లియామ్ మెక్‌కార్తీ నాలుగు ఓవర్లలో 81 పరుగులు ఇవ్వడం ద్వారా రెండో అత్యంత చెత్త టీ20 బౌలింగ్ రికార్డును నమోదు చేశాడు. ఈ మ్యాచ్‌లో వెస్టిండీస్ జట్టు ధాటిగా ఆడింది. 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 256 పరుగులు చేసింది. తర్వాత ఆడిన ఐర్లాండ్ జట్టు 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 194 పరుగులు మాత్రమే చేసింది.



## వన్డే బ్యాటింగ్ ర్యాంకులు.. టాప్ ప్లేస్ కొట్టేసిన స్మృతి మంధాన



దుబాయ్: భారత మహిళా క్రికెటర్ స్మృతి మందాన .. వన్డే బ్యాటింగ్ ర్యాంకుల్లో టాప్ ప్లేస్ కొట్టేసింది. తాజాగా రిలీజ్ చేసిన ర్యాంకుల జాబితాలో ఆమె అగ్రస్థానంలో నిలిచింది. 2019 తర్వాత భారత వైస్ కెప్టెన్ మందాన మళ్లీ ర్యాంకుల్లో ప్రథమ స్థానాన్ని ఆక్రమించింది. దక్షిణాఫ్రికా కెప్టెన్ లౌరా వోల్వార్డ్.. ఇటీవల 19 పాయింట్లు కోల్పోయింది. దీంతో స్మృతి టాప్ వన్ నెంబర్ దిశగా దూసుకెళ్లింది. 727 రేటింగ్ పాయింట్లతో స్మృతి మందానా టాప్ ప్లేస్‌లో నిలిచింది. ఇంగ్లండ్ కెప్టెన్ నటాలీ స్కీవర్ బ్రంట్ 719 పాయింట్లతో రెండో ర్యాంక్‌లో ఉంది. వోల్వార్డ్ 719 పాయింట్లతో మూడవ స్థానంలో నిలిచింది. మందాన తర్వాత ర్యాంకు లిస్టులో ఉన్న ఇండియన్ బ్యాటర్లలో జెమిమా రోడ్రిగ్స్, హర్మన్‌ప్రీత్ కౌర్ ఉన్నారు. ఆ ఇద్దరూ 14, 15వ స్థానాల్లో నిలుచున్నారు.

## టి-20 క్రికెట్ చరిత్రలో తొలిసారి? ఒకే మ్యాచ్‌లో మూడుసార్లు



సాధారణంగా టి-20 మ్యాచ్ అంటేనే ఎంతో ఉత్కంఠ ఉంటుంది. అయితే ఒక మ్యాచ్ టై అయి.. సూపర్ ఓవర్‌కి దారి తీస్తే.. ఆ ఉత్కంఠ డబుల్ అవుతుంది. అలాంటి ఒక మ్యాచ్‌లో మూడు సూపర్ ఓవర్‌లు ఉంటే.. ఆ మ్యాచ్ ఎంత ఆసక్తికరంగా ఉంటుందో మాటల్లో చెప్పలేము. అలాంటి ఓ మ్యాచే నేపాల్, నెదర్లాండ్స్ మధ్య జరిగింది. ట్రై సిరీస్‌లో భాగంగా ఇరు జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో ఏకంగా మూడు సూపర్ ఓవర్లు నిర్వహించాల్సి వచ్చింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన నెదర్లాండ్స్ 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 152 పరుగులు చేసింది. ఆ తర్వాత బ్యాటింగ్‌కు దిగిన నేపాల్ లక్ష్య చేధనలో తడబడింది. వరుసగా వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ క్రమంలో నేపాల్ టెయిల్ ఎండర్ నందన్ యాదవ్ జట్టుకు విజయం అందించేందుకు పోరాటం చేశాడు. ఆఖరి ఓవర్‌లో రెండు బౌండరీలు బాదడంతో స్కోర్స్ సమం అయ్యాడు. ఈ క్రమంలో నిర్వహించిన సూపర్ ఓవర్‌లో ఇరు జట్లు 19 పరుగులు చేయగా,, రెండో సూపర్ ఓవర్ నిర్వహించారు. ఇందులోనూ ఇరు జట్లు 17 పరుగులు చేయడంతో ఈ ఓవర్ కూడా టై అయింది. దీంతో మూడో సూపర్ (ఏష్ట్రీవవ ాబీజూవతీ ాలవతీబ) నెదర్లాండ్స్ ఆల్ రౌండర్ జాచ్ లయన్-కాచెర్ అద్భుతంగా బౌలింగ్ చేశాడు. నాలుగు బంతుల్లో రెండు వికెట్లు తీసి కేవలం ఒక పరుగు కూడా ఇవ్వలేదు. ఒక పరుగు లక్ష్యంతో దిగిన నెదర్లాండ్స్ మొదటి బంతికే సిక్స్ కొట్టి విజేతగా నిలిచింది.

## కోహ్లీ, రోహిత్ స్థానాల భర్తీకి ఆ ఒక్కడు చాలు: జోస్ బట్లర్

టీమిండియా నయా టెస్ట్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌పై ఇంగ్లండ్ స్టార్ బ్యాటర్ జోస్ బట్లర్ ప్రశంసల జల్లు కురిపించాడు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీల నైపుణ్యాలు ఒక్కటైతే శుభ్‌మన్ గిల్ అని కొనియాడాడు. కోహ్లీ, రోహిత్ లేని లోటును గిల్ భర్తీ చేయగలడని అభిప్రాయపడ్డాడు. భారత్, ఇంగ్లండ్ మధ్య ఐదు టెస్టుల సిరీస్ శుక్రవారం నుంచి ప్రారంభం కానుంది. అయితే కోహ్లీ, రోహిత్ రిటైర్మెంట్ ప్రకటించిన నేపథ్యంలో శుభ్‌మన్ గిల్ సారథ్యంలో టీమిండియా ఈ సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్ నేపథ్యంలో మాట్లాడిన బట్లర్.. శుభ్‌మన్ గిల్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.'శుభ్‌మన్ గిల్ అద్భుతమైన ఆటగాడు. మాట్లాడేటప్పుడు అతను చాలా ప్రశాంతంగా కనిపిస్తాడు. కానీ మైదానంలో దూకుడుగా ఉంటాడు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ కలిస్తే శుభ్‌మన్ గిల్ అనేది నా అభిప్రాయం. అతను ఈ ఇద్దరి దిగ్గజాల నుంచి ఎంతో నేర్చుకున్నాడు. కానీ చాలా వరకు తన ఆటపై సొంత ముద్ర వేసుకున్నాడు. టెస్ట్ క్రికెట్‌లో సారథ్యం వహించడం అంటే దేశంలో మూడో లేదా నాలుగో వ్యక్తికి దక్కే అత్యంత ప్రభావవంతమైన హోదా లాంటిది. శుభ్‌మన్ గిల్ క్రీజులో ఉన్నప్పుడు బ్యాటర్‌గా ఉండాలని కోరుకుంటాడు. ఆ తర్వాతే అతను తన కెప్టెన్సీపై ఫోకస్ పెడుతాడు. బ్యాటింగ్ సమయంలో ఎలాంటి ఒత్తిడి తీసుకోడు. రెండు పాత్రలకు న్యాయం చేయాలని ప్రయత్నిస్తాడు. ఐపీఎల్ 2025లో రాజస్థాన్ రాయల్స్ యువ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ బ్యాటింగ్ చూసి అవాక్కయ్యాను. వయసులో నా కంటే అతను 20 ఏళ్లు చిన్నవాడు. కానీ అతను తన బ్యాటింగ్‌తో యావత్ క్రికెట్ ప్రపంచాన్ని సంభ్రమాశ్చర్యానికి గురి చేశాడు. 35 బంతుల్లో సెంచరీ చేశాడు.'అని ఓ పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో స్టువర్ట్ బ్రాడ్ చెప్పుకొచ్చాడు.



# ఈ 8 రకాల పానీయాలలో ఏ ఒక్కటి తాగినా మీకు గాఢంగా నిద్రపడుతుంది




మనలో చాలా మంది నిద్ర లేమితో బాధపడుతున్నారు. ఒక వ్యక్తికి తగినంత నిద్ర రాకపోతే, అది అనేక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. దీనికి ప్రధాన కారణం పేలవమైన జీవనశైలి మరియు ఒత్తిడి. మీరు నిద్ర సమస్యతో బాధపడుతూ, దానిని గమనించకుండా వదిలేస్తే, అది పెద్ద పరిణామాలను కలిగిస్తుంది. కాబట్టి మీకు నిద్రించడానికి ఇబ్బంది ఉంటే, దాన్ని పరిష్కరించడానికి ప్రయత్నించండి. నిద్ర ప్రాముఖ్యతను వైద్యులు మరియు ఆరోగ్య నిపుణులు మనకు నొక్కి చెబుతున్నా, చాలా తరచుగా మనం దానిపై రాజీ పడటం లేదు. అర్ధరాత్రి వరకు టీవీ చూడటం, మొబైల్ వాడటం, ఒత్తిడి, పని లేదా నిద్ర పట్టకపోవడం ఇలా అనేక కారణాల వల్ల చాలా మంది నిద్రలేమి సమస్యతో బాధపడుతుంటారు. రాత్రి సమయంలో మంచి నిద్ర పొందడానికి మీకు సహాయపడే కొన్ని పానీయాలు ఇక్కడ ఉన్నాయి. అదృష్టం కొద్దీ ఈ పానీయాలను సాధారణ పదార్థాలతో నిద్రకు సహాయపడే పానీయాలను తయారు చేయవచ్చు. కాబట్టి మీరు రాత్రి సమయంలో నిద్ర పట్టనప్పుడు ఈ పానియాల్లో ఏ ఒక్కదానిని త్రాగినా చాలు మీకు బాగా గాఢంగా నిద్ర పడుతుంది. వెచ్చని పాలువెచ్చని పాలునిద్రించడానికి ముందు గోరువెచ్చని పాలు త్రాగడం పురాతకాలం నుండి వస్తున్న సంప్రదాయం. ఇది మంచి నిద్రను పొందడానికి సహాజమైన నివారణగా పనిచేస్తుంది. పాలలో ఉండే ట్రిప్టోఫాన్ అని పిలువబడే అమైనో ఆమ్లాన్ని కలిగి ఉంటుంది, పాలను త్రాగినప్పుడు ఇది మెలటోనిన్ అనే హార్మోన్‌గా మార్చబడుతుంది, ఇది మీ సహజ నిద్ర స్థితిని నియంత్రించడంలో సహాయపడుతుంది. ఒత్తిడి మరియు నిద్రలేమి వంటి నిద్ర రుగ్మతలను ఎదుర్కోవడం ద్వారా మెలటోనిన్ నిద్రను ప్రోత్సహిస్తుంది. పాలు వెచ్చగా ఉండటానికి కారణం అది గొంతు మరియు శరీరంలోని మిగిలిన భాగాలకు ఓదార్పునిస్తుంది. చమోమిలే టీచమోమిలే టీంటను తగ్గించడం మరియు చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడం వంటి ఆరోగ్య ప్రయోజనాల గురించి గొప్పగా చెప్పుకోవడమే కాకుండా, చమోమిలే టీ నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తుంది. రోజూ చమోమిలే టీ తాగే వారు నిద్ర లోపం శారీరక లక్షణాలు గణనీయంగా మెరుగుపడ్డాయని అధ్యయనాలు చెబుతున్నాయి. ప్లస్ పాయింట్ ఏమిటంటే, చాలా టీల మాదిరిగా కాకుండా, చమోమిలే టీ కెఫిన్ లేకుండా ఉంటుంది, ఇది ప్రశాంతమైన మరియు మరింత ఓదార్పు పానీయంగా మారుతుంది. కొబ్బరి నీళ్ళుకొబ్బరి నీళ్ళుకొబ్బరి నీరు మెగ్నీషియం మరియు పొటాషియం, కండరాలను సడలించే రెండు ఖనిజాలతో నిండి ఉంది. ఇది శరీరాన్ని శాంతపరచడంలో సహాయపడుతుంది మరియు సులభంగా మరియు సౌకర్యవంతమైన నిద్రను అనుమతిస్తుంది. అంతేకాక, కొబ్బరి నీటిలో విటమిన్ బి ఉంటుంది, ఇది ఒత్తిడి స్థాయిలను తగ్గిస్తుంది. పుదీనా టీ






టీపిప్పరమింట్ టీలో ఉన్న మెంతోల్ యాంటిస్పాస్మోడిక్ స్వభావం శారీరక లేదా మానసిక ఒత్తిడికి గురైనప్పుడు మీ కండరాలు విశ్రాంతి తీసుకోవడానికి సహాయపడుతుంది. దీని యాంటీ బాక్టీరియల్ లక్షణాలు జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి, ఇది రాత్రిపూట నిద్రకు ఆటంకం కలిగించే గౌట్ అసౌకర్యాన్ని తగ్గిస్తుంది. పొటాషియం మరియు విటమిన్ బి లు కూడా ఒత్తిడిని తగ్గించడానికి మరియు కండరాలను సడలించడానికి కూడా సహాయపడతాయి మరియు మంచి పిప్పరమింట్ యొక్క గొప్ప గుణం ఏంటంటే, ఇందులో కెఫిన్ ఉండదు. పాలు మరియు పసుపుపాలు మరియు పసుపుపసుపులో కర్కుమిన్ అనే సమ్మేళనం ఉంది, ఇది నిద్ర లేమికి కారణాలయ్యే ఆందోళన మరియు నిరాశ వంటివి తగ్గిస్తుంది. పసుపులోని కుర్కుమిన్స్ పాలలో ఉన్న ట్రిప్టోఫాన్తో కలిసి శరీరం విశ్రాంతిగా నిద్రించడానికి –తిరిగి నిద్రలేచే విధంగా పనిచేస్తుంది, ఈ పానీయం రాత్రి మంచి నిద్ర పొందడానికి మరియు సౌకర్యంగా నిద్రపోవడానికి గొప్ప మార్గం. చెర్రీ జ్యూస్చెర్రీ జ్యూస్మీరు ఈ చెర్రీ రసాన్ని ఉదయం మరియు రాత్రి టంబ్లర్‌తో తాగితే, చెర్రీలోని అదనపు మెలటోనిన్ నిద్ర లేమి చక్రాన్ని రివర్స్ చేస్తుంది. చెర్రీస్ లో ఉండే ట్రిప్టోఫాన్ మరియు మెలటోనిన్లు పుష్కలంగా ఉండటం వల్ల రాత్రి నిద్రించడానికి ముందు ఒక గ్లాస్ చెర్రీ జ్యూస్ త్రాగాలి. ఇది మీ నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తుంది. ఇది చాలా రకాల్లో వస్తుంది, కాని టార్ట్ రకం మెలటోనిన్ అత్యధిక మొత్తంలో ప్యాక్ చేస్తుంది, కాబట్టి ఆ చెర్రీలను కొనడానికి ప్రయత్నించండి. చెర్రీస్ కాలానుగుణమైనవి, కాబట్టి దాని స్వింగ్‌లో ఉన్నప్పుడు దాని నిద్రను ప్రేరేపించే లక్షణాలను ఉపయోగించుకోవడానికి ప్రయత్నించండి. బనానా స్మూతీబనానా స్మూతీఅరటిపండ్లు రోజులో ఏ సమయంలోనైనా మంచి చిరుతిండిగా తీసుకోవచ్చు మరియు నిద్రించడానికి ముందు స్మూతీలా తయారుచేసి తాగడం వల్ల చాలా హాయిగా నిద్రపడుతుంది. అరటి పండులో మెగ్నీషియం మరియు పొటాషియంలు అధికంగా ఉన్నాయి. ఇవి కండరాల సడలింపుకు సహాయపడుతాయి. దాంతో మీరు ప్రశాంతంగా నిద్రపోతారు. అమైనో ఆమ్లం ట్రిప్టోఫాన్ మరియు మెలటోనిన్ కూడా ఉన్నాయి, ఈ రెండూ నిద్ర నియంత్రణను ప్రోత్సహిస్తాయి. బాదం పాలుబాదం పాలుబాదం పాలను మొత్తం బాదంపప్పుతో తయారు చేస్తారు, ఈ పాలు నిండి ఉంటుంది సహాయపడుతుంది, ఇది ట్రిప్టోఫాన్, మెగ్నీషియం మరియు మెలటోనిన్ కలయిక ఫలితం, ఇవన్నీ శరీరాన్ని విశ్రాంతి తీసుకోవడానికి మరియు నిద్రను ప్రోత్సహిచడానికి సహాయపడుతాయి. కేవలం ఒక కప్పు బాదం పాలలో 17 గ్రాముల మెగ్నీషియం ఉంటుంది, ఇది నిద్రలేమికి చికిత్స చేయడానికి చాలా శక్తివంతమైనది, దీన్ని నిద్రలేమికి నివారణగాఉపయోగించబడుతుంది.

# బరువు తగ్గడానికి ప్రయత్నిస్తున్నవారు పగటిపూట ఎంత అన్నం మరియు ఎన్ని చపాతీలు తీసుకోవాలి?



భారతీయ ఆహారంలో బియ్యం మరియు గోధుమలు రెండూ ముఖ్యమైన మరియు సమగ్ర పాత్రను కలిగి ఉన్న ఆహార పదార్థాలు, ఇవి లేకుండా భారతీయ ఆహారం అసంపూర్ణం కాదు! కానీ బరువు తగ్గే విషయానికి వస్తే, మొదట ఈ రెండు ఆహారాలపైనే కన్ను పడుతుంది. ఈ రెండూ కార్బోహైడ్రేట్లతో నిండి ఉన్నందున, మీరు బరువు తగ్గడానికి కార్బోహైడ్రేట్లను తగ్గించాలి. భారతీయ వంటకాల్లో మనం నిత్యం తీసుకునే ఆహారాల్లో కార్బోహైడ్రేట్లు అధికంగా ఉన్నాయని, ప్రోటీన్ తక్కువగా ఉందని దక్షిణ ముంబైలోని డైటరీ కన్సల్టెంట్ నీతి దేశాయ్ వివరించారు. బరువు తగ్గడానికి, మీరు ప్రోటీన్ ఎక్కువగా తీసుకోవాలి మరియు కార్బోహైడ్రేట్లను తగ్గించాలి. అందువల్ల, తక్కువ కార్బోహైడ్రేట్లతో కూడిన ఆహారం బరువు తగ్గడానికి అనువైనది మరియు అనివార్యంగా ఈ రెండు ఆహారాల ద్వారా నియంత్రించబడాలి. అందుకని, బరువు తగ్గడానికి ప్రయత్నిస్తున్న వారికి వారి ఆహారంలో ఎంత పదార్థాలు ఉన్నాయో తెలుసుకోవాలి. రొట్టెలోని పోషకాల వివరాలురొట్టెలోని పోషకాల వివరాలురోటీ లేదా చపాతీ వీటిలో ఉన్న కార్బోహైడ్రేట్లు అన్నీ తెలుసుకోవలసిన అవసరం లేదు. వీటిలో కొద్ది మొత్తంలో ప్రోటీన్ మరియు కరగని ఫైబర్ కూడా ఉంటాయి. ఇవి మన ఆరోగ్యానికి కూడా చాలా అవసరం. సుమారు ఆరు అంగుళాల వెడల్పు గల చపాతిలో పదిహేను గ్రాముల కార్బోహైడ్రేట్లు, మూడు గ్రాముల ప్రోటీన్, 0.4 గ్రాముల కొవ్వు మరియు డెబ్బై ఒకటి కేలరీలు ఉన్నాయి. అన్నంలో పోషకాల వివరాలుఅన్నంలో పోషకాల వివరాలు1/3 ప్రమాణం అన్నంలో నభై కేలరీలు, ఒక గ్రాము ప్రోటీన్, ?.1 గ్రాముల కొవ్వు మరియు పద్దెనిమిది గ్రాముల కార్బోహైడ్రేట్లను కలిగి ఉంటుంది. బియ్యం మరియు గోధుమలు, ఏది మంచిది? బియ్యం మరియు గోధుమలు, ఏది మంచిది? ఈ ప్రశ్న ఉత్తర మరియు దక్షిణ భారతీయుల నుండి భిన్న సమాధానం ఉంటుంది. రెండింటిలో నీటిలో కరిగే ఫోలేట్ విటమిన్ బి ఉంటుంది. మన కణాల ఆకౌం మరియు కొత్త కణాల పెరుగుదల మరియు అభివృద్ధికి ఈ ఫోలేట్ అత్యవసరం ఉంటుంది. ఈ రెండింటిలో సరిసమాన మోతాదులో ఐరన్ ఉంటుంది. కానీ బియ్యం గోధుమ కన్నా తక్కువ సల్ఫర్ మరియు మెగ్నీషియం కలిగి ఉంటుంది. ఈ సల్ఫర్ మన మూత్రపిండాల పనితీరుకు మరియు కణాల మరమ్మత్తుకు అవసరం. రక్త కణాల పెరుగుదలకు ఇనుము అవసరం మరియు రక్తపోటు మరియు చక్కెర స్థాయిలను సమతుల్యం చేయడానికి మెగ్నీషియం అవసరం అవుతుంది. ఆహార నిపుణుల అభిప్రాయం ప్రకారంఆహార నిపుణుల అభిప్రాయం ప్రకారంమీరు రెండింటిలో ఒకదాన్ని మాత్రమే ఎంచుకోవలసి వస్తే, చపాతిని ఎంచుకోండి. "ఒక వేళ నాకు ఈ పరిస్థితి ఎదురైతే, నేను చపాతీనే ఎంచుకుంటాను. ఇందులో గ్లూటెన్ లేని గోధుమలు లభిస్తుంది.



ఈరోజుల్లో ప్రజలు ఎక్కువగా బియ్యం వైపు మొగ్గు చూపుతున్నారు. అయితే వాస్తవానికి, మనకు లభించే బియ్యం పాలిష్ చేసిన బియ్యం, ఇందులో తక్కువ పోషకాలు మరియు ఎక్కువ పిండి పదార్థాలు ఉన్నాయి, ఇది చక్కెరతో సమానంగా ఉంటుంది. అందుకోసం బియ్యంను ఎంచుకొనే వారు బియ్యం మితంగా ఉండాలని "అని ఆయన వివరించారు. మీరు బరువు తగ్గడానికి రోజుకు ఎన్ని కార్బోహైడ్రేట్లు అవసరం? మీరు బరువు తగ్గడానికి రోజుకు ఎన్ని కార్బోహైడ్రేట్లు అవసరం? ఆహార మార్గదర్శకాల ప్రకారం, ఆరోగ్యకరమైన వ్యక్తులు వినియోగించే కేలరీల మొత్తంలో కార్బోహైడ్రేట్లు 45 నుండి 65 షేడ్స్ మధ్య అందిస్తాయి. మీ ఆహారం సుమారు 2000 కేలరీలను అందిస్తుంటే, 225 నుండి 325 గ్రాముల కార్బోహైడ్రేట్లను పరిగణించండి. మీరు త్వరగా బరువు తగ్గాలంటే, రోజుకు 50 నుండి 150 గ్రాముల కార్బోహైడ్రేట్లను మాత్రమే తినాలని లక్ష్యంగా పెట్టుకోండి. ఈ లెక్క ప్రకారం రోజుకు ఎన్ని చపాతీలు మరియు అన్నం తినాలి? ఈ లెక్క ప్రకారం రోజుకు ఎన్ని చపాతీలు మరియు అన్నం తినాలి? మీరు ఒక ప్లేట్ నిండుగా అన్నం తింటే మీకు 440 కేలరీలు లభిస్తాయి. అంటే దీని అర్థం బరువు తగ్గడానికి అవసరమైన స్థాయి కంటే తక్కువగా ఉంటుంది మరియు బరువు పెరుగుటను నియంత్రించడం సాధించవచ్చు. "మీ మధ్యాహ్న భోజనంలో మీకు రెండు చపాతీ మరియు అర కప్పు అన్నం ఉంటే చాలు, మిగిలిన వాటిని పచ్చి కూరగాయలతో కలిపి తినాలి. రోజు ఈ సమయంలో ఎక్కువగా తినకండి. రాత్రి ఆహారంలో కొద్ది మొత్తంలో నెయ్యి లేదా నూనెలో కాల్చిన పరోటా మరియు కొద్దిగా తాలింపు తినండి చాలు. ప్రత్యామ్నాయ ఎంపికప్రత్యామ్నాయ ఎంపికమీ భోజనంలో చపాతీ మరియు అన్నం మొత్తాన్ని పరిమితం చేసినప్పటికీ, వీటి నుండి లభించే ఉత్తమ ప్రమాణంలో కార్బోహైడ్రేట్లను మీరు పూర్తిగా విస్మరించలేరు. అందువల్ల, సాధారణ గోధుమపిండితో తయారుచేసిన చపాతీలకు బదులుగా అధిక ఫైబర్ ఉన్న పిండితో తయారైన చపాతీలను తీసుకోవచ్చు. ఉదాహరణకు రాగులు, మెత్తని మొక్కజొన్న మరియు బీన్ వంటివి మంచి 'ఈ ఆహారాలలో చాలా తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంది మరియు కరగని ఫైబర్ కంటెంట్ కలిగి వుంటాయి,

# ప్రతి రోజూ ఉదయం రెండు ఉడికించిన గుడ్లు తింటే బరువు తగ్గొచ్చంట!!



బరువు తగ్గడానికి ప్రయత్నిస్తున్న వారికి ఇక్కడ ఒక శుభవార్త ఉంది. ఇప్పుడు బరువు తగ్గడం అల్పాహారం ఎంపికకు మారినంత సులభం. అల్పాహారంలో గుడ్లు తినే వారు చాలా చురుకుగా ఉంటారని మరియు రోజంతా బరువు తగ్గడానికి సహాయపడుతుందని పరిశోధనలు చెబుతున్నాయి, ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ ఓబేసిటి ఈ విషయాలను నివేదించింది. ఈ అధ్యయనం ప్రకారం వరుసగా ఐదు రోజులు ఉదయం అల్పాహారంలో రెండు గుడ్లు చొప్పున తిన్న వ్యక్తులు వెన్నరాసిన బన్ తినేవారి కంటే 65% బరువు తగ్గే అవకాశం ఉన్నట్లు కనుగొన్నారు. నేషనల్ సెంటర్ ఫర్ బయోటెక్నాలజీ ఇన్ఫర్మేషన్ (ఎన్‌సిబిఐ)అనే సంస్థ నిర్వహించిన మరో అధ్యయనంలో ఇదే ఫలితాలు వచ్చాయని తేలింది. ఈ పరిశోధనలో పాల్గొన్న వారు ఉదయం అల్పాహారంలో గుడ్డు తిన్న వారు , మధ్యాహ్నం మరియు రాత్రి భోజనంలో ఎక్కువ క్యాలరీలున్న ఆహారాన్ని తీసుకోవడం తగ్గించారని గుర్తించబడినది. ఆహారంలో కేలరీలు తక్కువగా ఉండటం వల్ల, బరువు తగ్గే ప్రమాణం సులభంగా పెరుగుతుంది. వాస్తవానికి, గుడ్డును అల్పాహారంగా తిన్న వారు వచ్చే ముప్పై ఆరు గంటలు అధిక కేలరీలున్న ఆహారాన్ని తీసుకోవడం తగ్గించారని గమనించబడింది. ఇంతకూ అల్పాహారంలో గుడ్లు ఎందుకు? దీనికి కొన్ని కారణాలు ఉన్నాయిఇంతకూ అల్పాహారంలో గుడ్లు ఎందుకు? దీనికి కొన్ని కారణాలు ఉన్నాయిసంతృప్తికరమైన ఆహారాల జాబితాలో గుడ్డు అధిక






స్థానంలో ఉంది. ఈ ఆహారాలు తీసుకున్న తర్వాత రోజంతా పొట్ట నిండిన అనుభూతిని మీరు చెందుతారని దీని అర్థం. గుడ్లలో అతి తక్కువ క్యాలరీలు మరియు తక్కువ కొవ్వు మరియు ఎక్కువ శాతంలో ప్రోటీన్ ఉంటుంది. అంటే సుమారు ఆరు గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. జతకు సుమారు తొమ్మిది రకాల ముఖ్యమైన అమైనో ఆమ్లాలు, అలాగే ఇనుము, సల్ఫర్, సెలీనియం, విటమిన్ ఎ, సి మరియు బి 12 వంటి ముఖ్యమైన పోషకాలు ఉత్తమ ప్రమాణంలో ఉన్నాయి.

ఇది చాలా ఆరోగ్యకరమైన ఆహారఇది చాలా ఆరోగ్యకరమైన ఆహారంఇది చాలా ఆరోగ్యకరమైన ఆహారం మరియు ఇది ప్రపంచంలో అత్యంత సమృద్ధిగా, చౌకగా మరియు సులభంగా లభించే ఆహారాలలో ఒకటి. అల్పాహారం కోసం, గుడ్లను ఆమ్లెట్ రూపంలో తినవచ్చు, కానీ ఇతర రుచికరమైన పద్ధతుల ద్వారా కూడా తినవచ్చు. గుడ్డు తినడం వల్ల కొలెస్ట్రాల్ పెరుగుతుందనే భ్రమ?ుడ్డు తినడం క్లీవ్‌ల్యాండ్ క్లినిక్ అందించిన డేటా ప్రకారంక్లీవ్‌ల్యాండ్ క్లినిక్ అందించిన డేటా ప్రకారం, ఏదైనా ఆహార నియంత్రణ ఆరోగ్యకరమైనది, మితిమీరి తింటే అది విషంగానే మారుతుంది. గుడ్డు విషయంలో కూడా అంతే, రోజుకు రెండు గుడ్లు అల్పాహారంలో తినడం ఆరోగ్యకరం. కానీ దీని కంటే ఎక్కువ తినకూడదన్న విషయం






# పుష్పరాజ్ గా మహేష్..



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన పుష్ప ఫ్రాంచైజ్ సినిమాలు ఒకదాన్ని మించి ఒకటి హిట్లుగా నిలిచాయి. రెండు భాగాలుగా రిలీజైన ఈ సినిమాలు మంచి టాక్ తో పాటూ బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల వర్షాన్ని కూడా కురిపించాయి. అంతేకాదు, పుష్ప సినిమా అల్లు అర్జున్ కు నేషనల్ అవార్డును సైతం తెచ్చిపెట్టిన సంగతి తెలిసిందే. అయితే ఈ సినిమా అల్లు అర్జున్ కంటే ముందు సూపర్ స్టార్ మహేష్ బాబు వద్దకు వెళ్లొచ్చిందని అప్పట్లో టాక్ వినిపించింది. సుకుమార్ పుష్ప కథను ముందు మహేష్ బాబుకు చెప్పాడని, కానీ కొన్ని కారణాల వల్ల అది సెట్స్ పైకి వెళ్లలేదని, ఆ తర్వాత అదే కథను సుకుమార్, అల్లు అర్జున్ కు సెట్టయ్యేలా మార్చి పుష్పగా తీశారని అంటూ ఉంటారు. ఈ నేపథ్యంలోనే పుష్ప సినిమా వచ్చి సూపర్ హిట్ అయ్యాక అనవసరంగా మహేష్ ఈ సినిమాను వదులుకున్నాడే అని ఆయన ఫ్యాన్స్ ఫీలయ్యారు. కానీ ఇప్పుడు పెరుగుతున్న జెనరేషన్ లో ఏఐ ఆధారంగా అసాధ్యమైనవన్నీ సాధ్యమవుతున్నాయి. అందులో భాగంగానే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో పుష్ప సినిమాలో మహేష్ బాబు నటించి ఉంటే ఎలా ఉండేదని ఓ వీడియో చేయగా ఆ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. మహేష్ ఫ్యాన్స్ చేసిన ఈ వీడియోలో పుష్ప సినిమాలోని పలు సీన్స్ ను ఏఐ సాయంతో మహేష్ బాబును పెట్టి రీక్రియేట్ చేశారు. అందులో పుష్ప రాజ్ గా మహేష్ బాబును చూసి మహేష్ ఫ్యాన్స్ తెగ ఎగ్జైట్ అవుతూ, ఆ వీడియోను షేర్ చేసే పనిలో బిజీగా ఉన్నారు. మహేష్ కెరీర్ విషయానికొస్తే ప్రస్తుతం ఆయన రాజమౌళి దర్శకత్వంలో ఓ పాన్ వరల్డ్ మూవీ చేస్తున్న సంగతి తెలిసిందే.

# టాప్ 10లో మళ్లీ ప్రభాస్



ప్రభాస్ ఫ్యాన్స్ మాత్రమే కాకుండా అన్ని వర్గాల ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న మోస్ట్ అవైటెడ్ మూవీ 'రాజాసాబ్'. మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ తెలుగు సినిమా కోసం హిందీ ప్రేక్షకులు ఎక్కువ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. తాజాగా విడుదల అయిన టీజర్‌కి వస్తున్న వ్యూస్‌ను చూస్తే హిందీ ప్రేక్షకులు రాజాసాబ్‌కి వందల కోట్ల వసూళ్లు కట్టబెట్టడం ఖాయం అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. సినిమా ఆలస్యం అయింది. ఇప్పటికే విడుదల కావాల్సి ఉన్నప్పటికీ కొన్ని కారణాల వల్ల ఆలస్యం అయింది. డిసెంబర్‌లో సినిమాను విడుదల చేయడం కన్ఫర్మ్ అయింది. అప్పటి వరకు సినిమా పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ మొత్తం పూర్తి అయ్యే విధంగా ప్లాన్ చేశారు. రాజాసాబ్ సినిమా నుంచి వచ్చిన టీజర్‌కి మంచి స్పందన దక్కింది. ఆ టీజర్‌లో ప్రభాస్ మాత్రమే కాకుండా ముగ్గురు హీరోయిన్స్ ఉన్నారు, అంతే కాకుండా బాలీవుడ్ సీనియర్ స్టార్ సంజయ్ దత్ కూడా ఉన్నాడు. టీజర్ రెండు నిమిషాలకు మించి ఉండటం కూడా పాజిటివ్ రెస్పాన్స్ రావడంకు ఒక కారణం అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. యూట్యూబ్‌లో టీజర్‌కి వస్తున్న స్పందన నేపథ్యంలో సినిమాకు భారీ బిజినెస్ జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. టీజర్ విడుదలైన 24 గంటల్లో అత్యధిక వ్యూస్ సాధించిన సినిమాల జాబితాలో టాప్ 10 లో ప్రభాస్ సినిమాలు ఇప్పటికే మూడు ఉన్నాయి. నెం.1 స్థానంలో ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో రూపొందని సలార్ సినిమా టీజర్ ఉంది. సలార్ టీజర్ 24 గంటల్లోనే 83 మిలియన్‌ల వ్యూస్‌ను దక్కించుకుంది. ఆ తర్వాత స్థానంలో ప్రభాస్ హీరోగా నటించిన ఆదిపురుష్ సినిమా టీజర్ నిలిచింది. ఓం రౌత్ దర్శకత్వంలో వచ్చిన ఆదిపురుష్ సినిమా టీజర్ 24 గంటల్లో 68.96 మిలియన్‌ల వ్యూస్‌ను రాబట్టింది. మూడో స్థానంలో ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో వచ్చిన కేజీఎఫ్ 2 టీజర్ నిలిచింది. ఆ టీజర్‌కి 68.83 మిలియన్‌ల వ్యూస్ సొంతం చేసుకుంది. ఆ తర్వాత స్థానంలో మళ్లీ ప్రభాస్ నిలిచాడు. 4వ స్థానంలో ప్రభాస్ హీరోగా నటించిన రాధేశ్యామ్ నిలిచింది. ఆ సినిమాకు 42.66 మిలియన్‌ల వ్యూస్ నమోదు అయ్యాయి. ఆ తర్వాత పుష్ప 2, డుంకీ సినిమాలు నిలిచాయి. ప్రభాస్ రాజాసాబ్ సినిమా టీజర్‌కి అనూహ్య స్పందన దక్కింది. ప్రభాస్, మారుతి కాంబోలో రూపొందిన హర్రర్ కామెడీ మూవీ 'రాజాసాబ్' టీజర్‌కి 24 గటల్లో 31.3 మిలియన్‌ల వ్యూస్ నమోదు అయ్యాయి. మేకర్స్ ఇంకాస్త సీరియస్‌గా ప్రమోషన్ చేసి, జాగ్రత్తలు తీసుకుని పీఆర్ చేసి ఉంటే కచ్చితంగా టాప్ 5 లో రాజాసాబ్ టీజర్ ఉండేదని ప్రభాస్ అభిమానులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇతర సోషల్ మీడియా ప్లాట్ ఫామ్స్‌లోనూ ఈ సినిమా టీజర్‌ను స్ట్రీమింగ్ చేయడం జరిగింది. అంతే కాకుండా ఈ టీజర్‌ను మీడియా వారికి లైవ్ ఇవ్వడం వల్ల కూడా తక్కువ మంది చూశారని టాక్. అసలు విషయం ఏంటి అనేది పక్కన పెడితే రాజాసాబ్ టీజర్ కి వచ్చిన స్పందనతో మేకర్స్ ఫుల్ హ్యాపీగా ఉన్నారు. ఇక ఏ మాత్రం ఆలస్యం చేయకుండా అనుకున్న తేదీకి విడుదల చేయాలని భావిస్తున్నారు.

# అందుకే సినిమాలకు దూరంగా ఉంటున్నా



సినీ ఇండస్ట్రీలో హీరోయిన్ల కొరత ఎంతో ఎక్కువ ఉంది. అయినప్పటికీ టాలెంటెడ్ హీరోయిన్లు కొన్ని సినిమాలకే పరిమితమవుతూ వస్తున్నారు. అందానికి అందం, టాలెంట్ కు టాలెంట్ ఉన్నప్పటికీ కొంతమంది అలా మెరిసి ఇలా మాయమవుతుంటే, ఇంకొందరు సినిమాలు మానేసి పెళ్లి చేసుకుని సెటిలైపోతున్నారు. దీంతో ఫ్యాన్స్ వారిని సినిమాల్లో చూడటాన్ని మిస్ అయిపోతున్నారు. ఇక చేసేదేమీ లేక వారిని సోషల్ మీడియాలో ఫాలో అవుతూ ముచ్చట పడుతున్నారు. అలా సినిమాలు చేస్తూ చేస్తూ సడెన్ గా పెళ్లి చేసుకుని సినిమాలకు దూరమైన ఓ హీరోయిన్ కోసం కూడా నెటిజన్లు నెట్టింట తెగ వెతుకుతున్నారు. ఆ హీరోయిన్ మరెవరో కాదు, బాపు గారి బొమ్మ ప్రణీతా సుభాష్. అమ్మడికి అందం, అభినయం ఉన్నా కూడా కోరుకున్న సక్సెస్ అందుకోలేకపోయింది. హీరోయిన్ గా, సెకండ్ హీరోయిన్ గా పలు సినిమాల్లో నటించి ఆడియన్స్ ను మెప్పించిన ప్రణీతా ఏం పిల్లో ఏం పిల్లడో సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది. మొదటి సినిమాలోనే తన క్యూట్ లుక్స్ తో ఆడియన్స్ ను మెప్పించిన ప్రణీతా ఆ తర్వాత హీరోయిన్ గా వరుస సినిమాలు చేసింది. హీరోయిన్ గా అనుకున్న గుర్తింపు రాకపోవడంతో ఆ తర్వాత సెకండ్ హీరోయిన్ గా కూడా తన లక్ ను టెస్ట్ చేసుకుంది. సెకండ్ హీరోయిన్ గా పవన్ కళ్యాణ్ తో కలిసి చేసిన అత్తారింటికి దారేది సినిమా ప్రణీతాకు మంచి సక్సెస్ ను అందించింది. అయినా ఆ హిట్ తన కెరీర్ కు ఏమంత ఉపయోగపడలేదు. దీంతో కెరీర్ పీక్ లో ఉన్నప్పుడే పెళ్లి చేసుకుని సినిమాలకు దూరమైంది ప్రణీతా. ఇప్పుడు ప్రణీతకు ఇద్దరు పిల్లలు కూడా. పెళ్లి తర్వాత ప్రణీతా సినిమాలకు దూరంగా ఉన్నప్పటికీ సోషల్ మీడియా ద్వారా తన ఫ్యాన్స్ కు మాత్రం టచ్ లోనే ఉంది. అందులో భాగంగానే ఎప్పటికప్పుడు ఫ్యాన్స్ తో చిట్ చాట్ నిర్వహిస్తూ ఉండే ప్రణీతాను రీసెంట్ గా ఓ అభిమాని మీరు సినిమాల్లో ఎందుకు నటించడం లేదని అడగ్గా, దానికి ప్రణీతా తన పిల్లల వల్లే తాను సినిమాల్లో నటించడం లేదని, వారిని చూసుకోవడానికి సినిమాలకు దూరంగా ఉంటున్నట్టు ప్రణీతా వెల్లడించింది. పిల్లల కోసం కెరీర్ ను వదిలేసిన ప్రణీతాను ఇప్పుడంతా మెచ్చుకుంటున్నారు.



# పాత పరిచయాలతో మళ్లీ ప్రయత్నాలా?



పూజాహెగ్డే కోలీవుడ్ లో కంబ్యాక్ అయిన సంగతి తెలిసిందే. 'రెట్రో' సినిమాతో అమ్మడు మళ్లీ రీలాంచ్ అయింది. కానీ ఆ సినిమా ఆశించిన ఫలితాన్నివ్వలేదు. సక్సెస్ తో కంబ్యాక్ అవ్వాలనుకున్న పూజకు అలా షాక్ తగిలింది. ప్రస్తుతం అక్కడే విజయ్ హీరోగా నటిస్తున్న 'జననాయగన్' లో నటిస్తోంది. తాజాగా ఈ సినిమాలో అమ్మడి పోర్షన్ పూర్తయింది. ప్రస్తుతం 'కాంచన 4' లో నటిస్తుంది. ఇది కూడా పూర్తయితే పూజా అక్కడ ఖాళీ అయిటన్లే. కొత్త సినిమాలేవి చేతిలో లేవు. సూపర్ స్టార్ రజనీ కాంత్ నటిస్తోన్న 'కూలీ'లో స్పెషల్ అప్పిరియన్స్ మాత్రమే ఇస్తుంది. ఈ నేపథ్యంలో పూజాహెగ్డే టాలీవుడ్ అవకాశాల కోసం ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు తెలుస్తోంది. పాత పరిచయాల్ని మళ్లీ టచ్ లో పెడు తోందిట. పాత మేనేజనర్లకు టచ్ లోకి వెళ్లి యోగక్షేమాలు అడిగి ఇండస్ట్రీ స్థితి గతల గురించి ఆరా తీస్తుందిట. అలాగే కొంత మంది దర్శక, నిర్మాతలకు కూడా టచ్ లో వెళ్లినట్లు సన్నిహిత వర్గాల నుంచి తెలిసింది. మరి ఈ పాత పరిచయాలు కొత్త అవకాశాలు తెచ్చి పెడతాయా? లేదా? అన్నది చూడాలి. పూజాహెగ్డే టాలీవుడ్ ను వదిలేసి మూడేళ్ల అవుతుంది. 'ఆచార్య' తర్వాత మరో తెలుగు సినిమా చేయలేదు. అప్పటికీ కొంత మంది స్టార్స్ తో అవకాశాలు వచ్చినా? వాటిని కాదని బాలీవుడ్ కి వెళ్లింది. కెరీర్ అక్కడే ప్లాన్ చేసుకుని స్థిరపడాలని ప్లాన్ చేసుకుంది. కానీ అమ్మడి ప్లానింగ్ తల్లకిందులైంది. అక్కడ సరైన సక్సెస్ లు పకడపోవడంతో వెంటనే కోలీవుడ్ వైపు టర్న్ తీసుకుంది. లక్కీగా ఆ సయంలో అవ కాశాలు రావడంతో చేతిలో ఈ మాత్రం సినిమాలతోనైనా బిజీగా ఉంది. లేదంటే పూజాహెగ్డే రిటైర్మెంట్ ప్రచారం తెరపైకి వచ్చేది.




Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940**, e-mail: **sreechakratelugu@gmail.com.**